

నేటి దినపత్రిక

# సూర్య

సోమవారం
8 జనవరి
2024
పేజీలు 12

ప్రకాశం
బాపట్ల


# రేపల్లెలో ఫ్లెక్సీల వివాదం

ప్రశాంత పట్టణంలో వివాదాలు
భయాందోళనలో ప్రజలు
డిఎస్పీకి తెదేపా నేతల ఫిర్యాదు



2 లో...



- రంగుల పిచ్చోడు, పరదాల చాటు సీఎం జగన్‌రెడ్డి
- జిల్లాలో పెద్దాయన బెట్టింగ్‌లు, పేకాటకే పరిమితం
- కాపులను మోసం చేసిన జగన్‌రెడ్డి
- అన్నదాతలకు గిట్టుబాటు ధరల్లేవు: గరికపాటి
- గరికపాటి ఆధ్వర్యంలో రెండో రోజు జాతీయస్థాయి ఎడ్ల బల ప్రదర్శన
- హోరా హోరీగా సాగుతున్న ఎడ్ల బల ప్రదర్శన
- ముఖ్యఅతిథిగా హాజరైన జనసేన జిల్లా అధ్యక్షులు షేక్ రియాజ్



# బటన్ నొక్కి సైకోను ఇంటికి పంపండి



రాబోయేది జనసేన, టిడిపి ఉమ్మడి ప్రభుత్వమే

బాలినేని డ్రామాలను ప్రజలు నమ్మరు

ఉమ్మడి ప్రకాశం జిల్లా అధ్యక్షులు షేక్ రియాజ్

గద్దలగుంటలో అట్టహాసంగా పార్టీ జెండా ఆవిష్కరణ

6,7 లో...

## మంత్రి నాగార్జున

# గట్టెక్కేనా..?!

### ముఖ్యనేతల సహకారం కోసం పాట్లు
### అసంతృప్తిలో ద్వితీయశ్రేణి నాయకత్వం

చీమకుర్తి, మేజర్‌న్యూస్‌: సంతనూతలపాడు నియోజకవర్గ రాజకీయం రోజురోజుకు మార్పులు, చేర్పులతో కాక రేగుతూ నాయకులను ముప్పతిప్పలు పెడుతుంది. మొదటి లిస్టులోనే స్థానిక శాసనసభ్యుని తొలగించి సమన్వయకర్తగా గుంటూరు జిల్లాకు చెందిన వేమూరు నియోజకవర్గ శాసనసభ్యులు జిల్లా ఇన్‌చార్జి మంత్రి అయిన మేరుగ నాగార్జునను ప్రకటించారు. దీంతో జిల్లాలోని సంతనూతలపాడు నియోజకవర్గంపై పట్టు కోల్పోతున్నామన్న ఆందోళనతో జిల్లా నేతలతో పాటు నియోజకవర్గంలోని నాలుగు మండలాల నాయకత్వాలు అసంతృప్తిని బహిరంగ పరచారు. ఇప్పటికే ఇన్ని ఆటంకాలు ఎదురవుతూ రాష్ట్ర మంత్రిగా కొనసాగుతున్న నాగార్జున సంతనూతలపాడులో నెగ్గకు రాగలరా అని రాజకీయ విశ్లేషకులు అంచనాలు వేస్తున్నారు.

ముఖ్యంగా సంతనూతలపాడు నియోజకవర్గం షెడ్యూలు కులాలకు రిజర్వుడు చేయబడి ఉండటం చేత, ఈ నియోజకవర్గ పరిధిలో ప్రపంచ ప్రఖ్యాతి గాంచిన గ్రానైట్ సంపద విస్తారంగా ఉండటం, దీంతో పాటు రాజకీయ ప్రముఖులకు కొదవలేదు. అందుచేత ఈ నియోజకవర్గంలో పోటీచేసే ఎస్సీ అభ్యర్థి జిల్లా ముఖ్యనేతల కను సన్నలల్లో



కొనసాగుతూ ఉంటారు. నాగార్జున పేరు సమన్వయకర్తగా ప్రకటించటం ఏకపక్షంగా జరిగిందన్న ఘోష మొదలైంది. దీనికి ఉదహరణ జిల్లా కేంద్రంలో కీలక సమావేశాలు నిర్వహించటం జరిగింది. సంతనూతలపాడు నియోజకవర్గాన్ని చీమకుర్తి కేంద్రంగా బూచేపల్లి కుటుంబం ఒంటి చేత్తో నడిపిస్తూ రాజకీయ చాణక్యతను ప్రదర్శిస్తూ ఉంటారు. అలాంటి వారికి దర్శిలో పోటీ చేసే అవకాశం వస్తే బూచేపల్లి కుటుంబంతో పాటు ముఖ్య నాయకత్వం కూడా దర్శి కేంద్రంగా పనిచేసే అవకాశాలు ఉన్నాయి. అలాగే స్థానికంగా ప్రతి గ్రామంలో ప్రతి కార్యకర్తతో సాన్నిహిత్యంతో పాటు ప్రతి ఒక్కరిని కలుపుగోలుతో పార్టీని గ్రౌండ్ లెవల్ ముందుకు నడిపించే సత్తా గల నాయకుడు ఎవరంటే టక్కున చెప్పే పేరు మారం వెంకారెడ్డి అలాంటి నాయకుడి కూడా రాష్ట్ర నాయకత్వం గుర్తించి జిల్లాలోని కీలక నియోజకవర్గమైన అద్దంకి నియోజకవర్గ పరిశీలకులుగా నియమించి పూర్తి సేవలు అద్దంకిలో వినియోగించాలని పార్టీ ఆదేశించటంతో మారం వెంకారెడ్డి ఆయన కేడర్ కూడా అద్దంకి కేంద్రంగా పని చేస్తున్నారు. దీంతో ప్రదాన నేతల అండదండలు ఏమాత్రం అందుతాయా అన్న సందేహాలు రాజకీయ విశ్లేషకులు ద్వారా తెలుస్తుంది. ఇప్పటికే గ్రామీణ ప్రాంతాలల్లో పార్టీ నాయకత్వాలపై అసంతృప్తితో ఉన్న క్యాడర్‌ను సముదాయించి పార్టీని ఏకతాటిపై నడిపించే సత్తాగల నాయకులు కరువయ్యారనే ఆందోళన కార్యకర్తలల్లో వ్యక్తం అవుతుంది. నియోజకవర్గంలో ఇప్పటికే వైసీపీ ఏర్పడిన తర్వాత జరిగిన రెండు సార్వత్రిక ఎన్నికలల్లో విజయం సాదించింది. ముడోసారి కూడా మేరుగ నాగార్జున కూడా విజయం సాదించి నియోజకవర్గాన్ని హ్యాట్రిక్ దిశగా కొనసాగించే విదంగా ప్రణాళిక ఏవిదంగా ఉండబోతుంది అని కార్యకర్తలు ఎదురు చూస్తున్నారు.

# ఒంగోలులో జనసేన జెండా ఎగరాలి

ఒంగోలు, మేజర్‌న్యూస్ : ఒంగోలు నియోజకవర్గంలో జనసేన జెండా రెపరెపలాడించడమే లక్ష్యంగా ప్రతి ఒక్క కార్యకర్త కష్టపడి పని చేయాలని ఉమ్మడి ప్రకాశం జిల్లా అధ్యక్షులు షేక్ రియాజ్ పిలుపునిచ్చారు. భవిష్యత్తు మనదే, రాబోయేది జనసేన, టిడిపి ప్రభుత్వమేనని ధీమాను వ్యక్తం చేశారు. ఆదివారం గద్దలగుంటలో పార్టీ జెండా ఆవిష్కరణ అట్టహాసంగా జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా జిల్లా అధ్యక్షులు షేక్ రియాజ్ హాజరైయ్యారు. ముందుగా నగరంలోని రాజపానగల్ రోడ్ వద్ద అబ్దుల్ కలాం విగ్రహానికి నివాళులర్పించి, అనంతరం పాదయాత్రగా గద్దలగుంటలో గాంధీ బొమ్మ వద్ద 32వ డివిజన్ జనసేన పార్టీ ఆధ్వర్యంలో జనసేన పార్టీ జెండా ఆవిష్కరణ జరిగింది. అనంతరం జరిగిన కార్యక్రమంలో షేక్ రియాజ్ మాట్లాడుతూ జగన్‌రెడ్డి

మిగతా 3లో



# రేపల్లెలో ఫ్లెక్సీల వివాదం








- ప్రశాంత పట్టణంలో ఫ్లెక్సీల గొడవలు సృష్టిస్తున్నారు
- నిఘా నేత్రాలు పనిచేస్తే సమస్య పరిష్కారం అయినట్లే
- భయాందోళనలో పట్టణ ప్రజలు
- నాయకులు ఇలాంటి గొడవలు పెట్టే వారిని ప్రోత్సహించరాదు

రేపలె మేజర్‌న్యూస్: పట్టణంలో ఫ్లెక్సీల వివాదం చోటుచేసుకుంది. గతంలో ఎన్నడూ లేని విధంగా వైసీపీ, టీడీపీ పార్టీల నేతలు ఏర్పాటు చేసిన ఫ్లెక్సీలను కోసివేయటం కలకలం సృష్టించింది. రేపల్లె రాజకీయ చరిత్రలో ఇలాంటి ఘటనలు జరగక పోవటంతో నేతలు అంతర్మథనంలో పడిపోయారు. ఎమ్మెల్యే అనగాని సత్య ప్రసాద్ పుట్టిన రోజు వేడుకలు ఈ నెల10 వ తేదీన నిర్వహించేందుకు ఏర్పాటు చేశారు. టీడీపీ నాయకులు, కార్యకర్తలు ఎమ్మెల్యే అనగానికి పుట్టినరోజు శుభాకాంక్షలు తెలియజేస్తు పట్టణంలో ఫ్లెక్సీలు ఏర్పాటు చేశారు. ఆదివారం మధ్యాహ్నం 2 గంటల సమయంలో వైసీపీ కి చెందిన పలువురు కార్యకర్తలు రాజ్యలక్ష్మి థియేటర్ సమీపంలో టీడీపీ శ్రేణులు ఏర్పాటు చేసిన ఫ్లెక్సీలు వరుసగా కోసేశారు. ఆ సమయంలో అటుగా వెళుతున్న పోలీసు సిబ్బందిని గమనించి దుండగులు అక్కడ నుండి పారి పోయారని పోలీసులు తెలిపారు. విషయం తెలుసుకున్న టీడీపీ శ్రేణులు రాజ్యలక్ష్మి థియేటర్ సెంటర్ కు చేరుకుని ఆందోళన చేశారు. కేసులు నమోదు చేసి దోషులను శిక్షించాలని డిమాండ్ చేశారు. ఇదిలా ఉండగా మరో వైపు వైసీపీకి చెందిన ఫ్లెక్సీలు కోయటం పలు అనుమానాలకు తావిస్తోంది. అయితే తెలుగుదేశం వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీకి చెందిన నాయకుల మధ్య 2019లో ఒక్కసారి ఫ్లెక్సీ పెట్టే చోట వివాదం చోటుచేసుకుంది. అప్పటి నుంచి ఇప్పటివరకు ఇలాంటి ఘటనలు జరగలేదని ఇరు పార్టీల నాయకులు చెప్పటం గమనార్హం. పట్టణంలో ఫ్లెక్సీల చించివేయటం నయా కల్చర్ లో భాగంగా కనిపిస్తుంది. డిసెంబర్ 31 రాత్రి జనసేనపార్టీ ఫ్లెక్సీలు చించివేయటంతో ఈ కల్చర్ ప్రారంభమైంది. అప్పటి నుంచి ఎక్కడో ఓ చోట ఇలాంటి సంఘటనలు జరుగుతూనే ఉన్నాయి. అయితే శనివారం రాత్రి వైసీపీ కి చెందిన ఫ్లెక్సీలు చించగా, ఆదివారం టీడీపీ ఫ్లెక్సీలు కోశారు. పార్టీల మధ్య గొడవలు సృష్టించేందుకు కొం దరు వ్యూహం పన్నారా అనే అనుమానాలు వ్యక్తమ వుతున్నాయి. మరో ప్రక్క ఎమ్మెల్యే అనగాని పుట్టిన రోజు వేడుకలు భారీ స్థాయిలో నిర్వహించేం దుకు పార్టీ శ్రేణులు ఏర్పాట్లు చేస్తున్నారు. ఈ నేపథ్యంలో ప్రశాం తంగా ఉన్న రేపల్లె నియోజకవర్గంలో పార్టీల మధ్య గొడవలు సృష్టించాలనే వ్యూహంలో భాగంగా ఇరు పార్టీల ఫ్లెక్సీలు కోసివేయటం జరుగుతుందనే అనుమానాలు ప్రజలు వ్యక్తం చేస్తున్నారు. ఏది ఏమైనా పోలీసులు నిస్వార్థంగా పట్టణంలోని సీసీ ఫుటేజీలు నిశితంగా పరిశీలించి ఇలాంటి ఘటనలకు పాల్పడుతున్న ముఠాను అదుపులోకి తీసుకుని రాజకీయ పార్టీల మధ్య సామ రస్యాన్ని సోదర భావాన్ని పెంపొందించేందుకు ప్రత్యేక కౌన్సిలింగ్ ఏర్పాటు చేయాలని ప్రజలు కోరుతున్నారు.

**డి ఎస్ పి కి పిర్యాదు చేసిన టిడిపి నాయకులు**

పట్టణంలో వైసిపి అరాచక మూకలు అలజడలు సృష్టించడానికి ప్రయత్నాలు చేస్తున్నారని అందులో భాగంగానే ప్రతిపక్ష నాయకులు ఫ్లెక్సీలను చించి శునకానందం పొందుతున్నారని అలాంటి వారిని గుర్తించి వారిపై కేసు నమోదు చేసి కఠినంగా శిక్షించాలని డిఎస్పీను కోరారు ఈ సందర్భంగా డి.ఎస్.పి మురళీకృష్ణ మాట్లాడుతూ వారు ఏ పార్టీ వారైనా సీసీ కెమెరాలను పరిశీలించి వారి పై కఠిన చర్యలు తీసుకుంటామన్నారు.

**ఫ్లెక్సీల ఏర్పాటుకు అనుమతులు ఉన్నాయా??**

పట్టణంలో అధికార ప్రతిపక్ష పార్టీలకు చెందిన ఫ్లెక్సీలు ప్రధాన కూడలిలో ఏర్పాటు చేయడంతో అస్సలు వీరికి పురపాలక సంఘం నుంచి అనుమతులు ఉన్నాయా లేవా అనే సందేహాన్ని పట్టణ ప్రజలు వ్యక్తం చేస్తున్నారు రహదారికి మధ్యలో ఏర్పాటు చేయడంతో రోడ్డు క్రాస్ చేసే వారికి ప్రమాదాలు జరిగే పరిస్థితులు ఉన్నప్పటికీ అధికారుల అలసత్వం వలన ఇన్ని పెక్సీలను ఏర్పాటు చేశారని పట్టణ ప్రముఖులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. అనుమతులు ఉన్నాయా లేవా పరిశీలించాల్సిన బాధ్యత ఎంతైనా ఉందని పట్టణ ప్రజలు కోరుతున్నారు.

## ధనుర్మాస జయంతి ఉత్సవాల ముగింపు



భట్టిప్రోలు,మేజర్‌న్యూస్:మండల కేంద్రమైన భట్టిప్రోలు లో శ్రీ షిరిడి సాయిబాబా ఆలయంలో 79వ ధనుర్మాస జయంతి ఉత్సవాలు ఆదివారంతో ముగిశాయి.తెల్లవారు జామున స్వామివారికి సుప్రభాత సేవ,కాకడ హారతి నిర్వహించారు.అనంతరం బాబా వారికి సుగంధ ద్రవ్యములతో,పంచామృతాలతో ఏకాదశ రుద్రాభిషేకం, పూజలు నిర్వహించారు. పూజలో బుర్లె కిరణ్ కుమార్-నాగకన్యకాదేవి,ఆత్మూరి వాలేశ్వరరావు-భవాని దంపతులు అభిషేకాలు నిర్వహించారు. ఆలయప్రధాన అర్చకులు చావలి రాంబాబు పూజ చేయు దంపతులచే అభిషేకాలు,పూజలను ఆలయ ప్రధాన అర్చకులు చావలి రాంబాబు చేయించారు.స్వామి వారి జయంతి ఉత్సవాల సందర్భంగా చివరి రోజు ఆదివారం దేవాలయం ఆవరణలోనారాయణ సేవ అన్న ప్రసాద వితరణను వెయ్యి మంది భక్తులకు నిర్వహించారు.ఈ కార్యక్రమాలను ఆలయ కమిటీ అధ్యక్షులు తమ్మన రమేష్ బాబు, మరియు బూర్లె కిరణ్ కుమార్,మెంటా సాంబశివరావు, బొలిశెట్టి బాలకృష్ణమూర్తి తదితరులు పర్యవేక్షించారు.

## 100 మందికి ఉచిత బిపి, షుగర్ వైద్య పరీక్షలు



కర్లపాలెం,మేజర్‌న్యూస్: కర్లపాలెం శ్రీ రామకృష్ణ సేవా సమితిలో పేరలి నరసయ్య చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో ఉచిత బీపీ ,షుగర్ వైద్య శిబిరం జరిగింది. ఈ శిబిరంలో ప్రముఖ వైద్యులు చల్లా రామ్మోహన్ రావు పాల్గొని 100 మందికి బి పి షుగర్ వైద్య పరీక్షలు నిర్వహించి నెలకు సరిపడా మందులను పేరలి బాలకృష్ణ మూర్తి గారు సమకూర్చగా హైదరాబాద్ ఎస్ బి హెచ్ రిటైర్డ్ ఆర్ ఎం ఆర్.ఆంజనేయులు అందజేశారు. శిబిరంకు వచ్చిన వారందరికీ అన్న ప్రసాదం అందించడం జరిగింది .ఈ కార్యక్రమంలో సమితి అధ్యక్షులు తిమ్మరాజు వెంకట సుబ్బారావు, ఉపాధ్యక్షులు ఏ. వెంకటేశ్వర్లు , పెనుమేత్స బాపిరాజు ,తునుగుంట్ల లలిత బాబు , మామిడాల సాంబశివరావు ,కాటూరి బాజి ,జిడుగు బాలకోటేశ్వరరావు, శ్రీనివాసరావు, రమనరాజు పాల్గొన్నారు.

## స్వామివారికి ఆహుతులతో గాయత్రి హెూమం



భట్టిప్రోలు, మేజర్‌న్యూస్: మండల కేంద్రమైన భట్టిప్రోలు లో వేంచేసి యున్న సాయిబాబా ఆలయములోజరుగుచున్న 79వ వార్షిక ధనుర్మాసజయంతి ఉత్సవా లలో భాగంగా చివరి రోజు,బాలాత్రిపుర సుందరీ మహిళా సమాజం సభ్యులుపాల్గొన్నారు.ఆర్గనైజర్ అల్లం వెంకటేశ్వర రావు,సాయి జీవిత చరిత్ర లోని అంశముల గురించి ఉపన్యసించారు.వివిధ దేవి,దేవతల గురించిన స్లోకాలు, గేయాలను మహిళా సమాజం వారు గానం చేశారు.ధనుర్మాస జయంతి ఉత్సవాల లో భాగంగా 6వ రోజు అయిన ఆదివారం గాయత్రీ పరివారం వారి గాయత్రి పీఠం నారా కోడూరు వారి అనుబంధ సమాజం ఆధ్వర్యంలో 294 వ గాయత్రీ హెూమంసాయిబాబా ఆలయంలో నిర్వహించ బడినది.హెూమ పూజలో మాజేటి వెంకటేశ్వరరావు- ప్రభావతి,తూనుగుంట్ల నాగభూషణం-బేబీ రాణి,ఊటు కూరు నాగ వెంకట కిషోర్-మోహిని ప్రియాంక,విడేల శ్రీనివాస్-ఇంద్రాణి లు పాల్గొన్నారు.యీ కార్యక్రమాలను ఆలయ అధ్యక్షులు తమన్న రమేష్ బాబు,కార్యదర్శి మెంటా సాంబశివరావు,కోశాధికారి బూర్లె కిరణ్ కుమార్ కమిటీ సభ్యులుపర్యవేక్షించారు.బాలా త్రిపుర సుందరి మహిళా సమాజ సభ్యులైన కె వి రామారావు,తూ నుగుంట్ల ఝాన్సీ, రమాకుమారి,లక్ష్మి,కుసుమ,నాగరాజ కుమారి,వాణి,శ్రీ వాణీ,శ్రీదేవి,బాల,వరలక్ష్మి, తదితరులు పాల్గొన్నారు.

## సంతూర్ సంక్రాంతి ముగ్గుల పోటీలు



కర్లపాలెం, మేజర్‌న్యూస్: కర్లపాలెం వాసవి ఆర్యవైశ్య కల్యాణ మండపంలో టి ఎస్ కె ఏజెన్సీ తునుగుంట్ల సురేష్ ఆధ్వర్యంలో వాసవి క్లబ్ ,వాసవి క్వీన్ క్లబ్ ,ఆర్యవైశ్య సంఘం సహకారంతో ఆదివారం మహిళలకు ముగ్గుల పోటీలు నిర్వహించారు. ప్రధమ ,ద్వితీయ, తృతీయ స్థానాలు వరుసగా సి హెచ్ బిందు ,బి.అన్నపూర్ణమ్మ ,కె.భులక్ష్మి లకు బహుమతులు అందజేశారు. ఈ కార్యక్ర మంలో సంతూర్ ప్రతినిధులు ఓ.కొటే శ్వరావు ,సాంబయ్య , తునుగుంట్ల సుబ్బారావు, తునుగుంట్ల లలిత బాబు ,పి.వి వెంకట రంగారావు ,తడికమల్ల విజయకుమార్ ,ముద్దుల రామకృష్ణ ,అచ్యుత భద్రయ్య ,కోడూరి చంద్ర , బొలిశెట్టి రాంబాబు ,నందిపాటి నాగమ ల్లేశ్వరావు ,యక్కల నాగశ్వేత ,నాళం అని త ,మువ్వల రాజేశ్వరి తదితరులు పాల్గొన్నారు.

## చిన్ననాటి స్నేహితుల అపూర్వ కలయిక



భట్టిప్రోలు,మేజర్‌న్యూస్: మండల కేంద్రమైన భట్టిప్రోలు లోని తమ్మన మల్లికార్జునరావు ఉన్నత పాఠశాల నందు 1976-77 విద్యా సంవత్సరంలో పదవ తరగతి విద్యనభ్యసించిన పలువురు చిన్ననాటి స్నేహితులు ఆదివారం పాఠశాలలో గెట్ టుగెదర్ కార్యక్రమాన్ని నిర్వహించారు. విద్యాభ్యాసం పూర్తయిన నాటి తర్వాత,చేస్తున్న పనులు, ఉద్యోగాలు, వ్యాపారాలు,తదితర విషయాలను ఆహ్లాదకర వాతావరణం లో చర్చించుకున్నారు.ఈ సందర్భంగా అప్పటి విద్య నేర్పిన గురుతుల్యులు పలువురిని శాలువాలతో, పూలమాలతో సత్కరించి వారికి కృతజ్ఞతలు తెలిపారు.ఉదయం 9 గంటల నుండి సాయంత్రం ఐదు గంటల వరకు ఈ కలయికలో చిన్ననాటి మిత్రులందరు ఒకరినొకరు ఆప్యాయంగా కుశల ప్రశ్నలతో సరదాగా గడిపి,ఆటపాటలతో పరవశించారు.ఈ కార్యక్రమంలో వైవి రమణ,ఆంజనేయులు, నాగరాజు, కన్యాకుమారి,మద్దుల గణేష్,పసుపులేటి శివరామ ప్రసాదు,ప్రేమలత మైత్రి,మాజేటి వెంకటేశ్వరరావు,చక్కా రమణ తదితర మిత్రులు పాల్గొన్నారు.

## పది విద్యార్థులకు విద్యాజ్యోతి పుస్తకాలు అందజేత



భట్టిప్రోలు, మేజర్‌న్యూస్: మండలంలోని వెల్లటూరు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల నందు త్వరలో జరగనున్న పదో తరగతి పబ్లిక్ పరీక్షలకు చెందిన విద్యాజ్యోతిస్టడీ మెటీరియల్ పుస్తకాలు విద్యార్థులకు పంపిణీ చేయడం జరిగింది.ఈ కార్యక్రమంలో జడ్పిటిసి సభ్యురాలు తిరువీధుల ఉదయ భాస్కరి మరియు భట్టిప్రోలు మండల విద్యాశాఖ అధికారి శ్రీ నీలం దేవ రాజు,జి డి సి సి బ్యాంక్ మేనేజర్ ప్రసాదు,వెల్లటూరు చెన్న రవీంద్ర పాల్గొన్నారు.తొలుత ఎస్ ఏ పరీక్షలలో ఉత్తమ ప్రగతిని సాధించిన పదవ తరగతి విద్యార్థులు హేమ దుర్గాభవాని, మోహనకృష్ణ లను జడ్పిటిసి అభినందించి బహుమతితో ప్రోత్సహించారు.అనంతరం గుంటూరు ఉమ్మడి జిల్లాల యాజమాన్యంలో రూపొందించబడిన విద్యాజ్యోతి అనే ఏడు సబ్జెక్టులకు చెందిన మూల సూత్రాలతో,కీలక వివరణలతో, పరీక్షలలో మంచి మార్కులు సాధించేందుకు తోడ్పడేలా రూపుదిద్దుకున్న ప్రత్యేక స్టడీ మెటీరియల్ ప్రతి 10వ తరగతి విద్యార్థికి అందించడం జరిగింది.పాఠశాల ప్రధానోపాధ్యాయని అరుణ కుమారి మాట్లాడుతూ ఎంతో ఆర్థిక భారం-మేధోశ్రమ లతో ప్రత్యేక విద్యా ప్రగతి కోరుకుంటూ, జిల్లా యాజమాన్యం వారు సమర్పించిన ఈ కానుక ప్రతి విద్యార్థి సద్వినియోగం చేసుకోవాలని కోరారు.ఎంఈఓ 2 దేవరాజు మాట్లాడుతూ" ప్రతి మంచి పుస్తకము విద్యార్థులకు ఉత్తమ నేస్తం వంటిదని" దాని విలువ వెలకట్టలేనిదని,నూరు శాతం ఉత్తీర్ణత సాధించుటకు విద్యాజ్యోతి పుస్తకాలు మరియు ప్రస్తుతం ప్రభుత్వ పాఠశాలలో జరుగుతున్న విద్య స్ఫూర్తి కార్యక్రమాలు ఎంతగానో మేలు చేస్తున్నాయని పేర్కొన్నారు.జడ్పిటిసి ప్రసంగిస్తూ ఉజ్వల భారత జాతి నిర్మాణానికి నేటి విద్యార్థులు,కష్టపడి చదివి తల్లిదండ్రుల కలలు నిజం చేయాలని కోరారు.మేనేజర్ ప్రసాద్ ప్రసంగిస్తూ పాఠశాల బాల బాలికలలో పొదుపు అలవాట్లను, మదుపు చేసే గుణాన్ని పెంపొందించుటకు జిడిసిసి బ్యాంక్ జీరో బ్యాలెన్స్ ఎకౌంటు పద్ధతిలో ఖాతాలను తెరవనున్నదని, దీనికోసం ప్రతి విద్యార్థి తమ ఫోటో ఆధార్ కార్డ్ తమకు సమర్పించాలని కోరారు. కార్యక్రమంలో వైసిపి నాయకులు బాలాజీ మరియు ఇంకా పాఠశాల ఉపాధ్యాయులు ఎస్టేట్ బాబు,కే శివరామకృష్ణ,రెడ్డి సుధాకర్,ఆశలత, శైలజ తదితరులు పాల్గొన్నారు.

# ఒంగోలులో జనసేన జెండా ఎగరాలి





మొదటి పేజీ తరువాయి

పాలనలో రాష్ట్రం సర్వనాశనం అయ్యిందన్నారు. అభివృద్ధి మాట పక్కన పెడితే రాష్ట్రంలో విచ్చల విడిగా గంజాయి రవాణా, ఎర్రచందనం అక్రమ రవాణా సాగుతోందన్నారు. ప్రభుత్వ వైఫల్యాలను ప్రశ్నిస్తే దాడులు, ఆపై కేసులు పెడుతూ రాక్షస పాలన సాగిస్తున్నారు. ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీలకు రక్షణ లేకుండా పోతోంది. దళితుడ్నీ చంపి డోర్ డెలవరీ చేసిన నాయకుడు దర్జాగా బయటకు తిరుగుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. రాష్ట్రంలో అంబేద్కర్ వ్రాసిన రాజ్యాంగం అమలు జరిగే ఈ దుర్మార్గుడు బయట తిరిగేవాడా...? అని ప్రశ్నించారు. వచ్చే ఎన్నికల్లో జనసేన సత్తాను చూపించారు. పార్టీ బలోపేతానికి కష్టపడి పని చేయాలని సూచించారు. జనసేన, టిడిపి ఉమ్మడి ప్రభుత్వే లక్ష్యంగా ప్రతీ కార్యకర్త కృషి చేయాలని షేక్ రియాజ్ పిలుపునిచ్చారు. ఉమ్మడి ప్రభుత్వ స్థాపనతోనే రాష్ట్రం అభివృద్ధి చెందుతోంది, ప్రజల సంక్షేమం సాధ్యం అవుతోందన్నారు. ఒంగోలు శాసన సభ్యులు బాలినేని శ్రీనివాసరెడ్డి ఇప్పుడు ఎక్కడ ఉన్నాడో కూడా తెలియడం లేదన్నారు. 25 వేల మందికి ఇళ్ల పట్టాలు ఇస్తేనే ఎన్నికల్లో పోటీ చేస్తానని చెప్పి నియోజకవర్గ ప్రజలను మోసం చేశారని, ఎన్నికలు సమీపిస్తున్నప్పటికీ ముఖం చాటేశారని ఎద్దేవా చేశారు. బాలినేనిని నమ్మే పరిస్థితుల్లో నియోజకవర్గ ప్రజలు లేరన్నారు. ఉమ్మడి పార్టీ అభ్యర్థుల గెలుపే లక్ష్యంగా క్యాడర్ పని చేయాలని షేక్ రియాజ్ పిలుపునిచ్చారు.

ఈ కార్యక్రమంలో ప్రకాశం జిల్లా జనసేన పార్టీ ఉపాధ్యక్షులు చిట్టెం ప్రసాద్, ప్రకాశం జిల్లా చిరంజీవి యువత అధ్యక్షులు అడుసుమల్లి వెంకట్రావు, జనసేన నాయకులు ఆమంచి రాజేంద్ర, ఒంగోలు నగర జనసేన పార్టీ అధ్యక్షులు మలగా రమేష్, జనసేన పార్టీ రాష్ట్ర అధికార ప్రతినిధి రాయపాటి అరుణ, ప్రకాశం జిల్లా జనసేన పార్టీ కార్యదర్శులు కళ్యాణ్ ముత్యాల, రాయని రమేష్, ఒంగోలు నగర జనసేన పార్టీ ఉపాధ్యక్షులు పిల్లి రాజేష్, ఒంగోలు నగర జనసేన పార్టీ ప్రధాన కార్యదర్శులు పల్ల ప్రమీల, దండే అనిల్, ఇతర నగర కమిటీ సభ్యులు, డివిజన్ అధ్యక్షులు, నాయకులు, కార్యకర్తలు, వీర మహిళలు, విద్యార్థి నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

# 11న ‘యువజన గర్జన’ను విజయవంతం చేయండి



## మీడియాతో కాంగ్రెస్ జిల్లా అధ్యక్షులు ఈదా, బీఆర్ గౌస్

ఒంగోలు, మేజర్‌న్యూస్: ఈనెల 11వ తేదీన ఒంగోలులో యువజన కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ‘యువజన గర్జన’ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షులు ఈదా సుధాకర్‌రెడ్డి, యువజన కాంగ్రెస్ జాతీయ కార్యదర్శి బీఆర్ గౌస్ తెలిపారు. ఆదివారం జిల్లాకాంగ్రెస్‌పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరల సమావేశంలో కార్యక్రమానికి సంబంధించిన వివరాలను వెల్లడించారు. 11న గురువారం మధ్యాహ్నాం 2 గంటల 30 నిమిషాలకు యువజన కాంగ్రెస్ ఆధ్వర్యంలో యువజన గర్జన కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నామన్నారు. ఈ కార్యక్రమం స్థానిక మినీ స్టేడియం నుండి పాదయాత్ర ప్రారంభమై అద్దంకి బస్టాండ్ దగ్గర కార్నర్ వద్ద సభ జరుగుతోందన్నారు. గడిచిన పది సంవత్సరములు కాలంలో కేంద్రంలో అధికారంలో ఉన్న నరేంద్ర మోడీ ప్రభుత్వం, రాష్ట్రంలో అధికారంలో ఉన్న వైయస్సార్ ప్రభుత్వం, ప్రతిపక్ష చంద్రబాబు నాయుడు యువతకు ఏ విధమైనటువంటి ఉద్యోగ అవకాశాలు కల్పించలేదని కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలోనే ప్రభుత్వాలు ఏర్పడితే యువతకు మేలు జరిగి ఉద్యోగ అవకాశాలు కలుగుతాయనే లక్ష్యంగా యువతని మేల్కొల్పే దిశగా యువజన కాంగ్రెస్ గర్జన కార్యక్రమాన్ని ఏర్పాటు ఏర్పాటు చేస్తున్నామన్నారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా పిసిసి అధ్యక్షులు గిడుగు రుద్రరాజు, ఏఐసీసీ జనరల్ సెక్రెటరీ ఆంధ్ర ప్రదేశ్ కాంగ్రెస్ వ్యవహారాల ఇన్చార్జ్ మాణిక్యం ఠాగూర్, ఎఐసిసి కార్యదర్శులు సిడి మేయప్పన్, క్రిస్టఫర్ తిలక్, ఏఐసిసి కార్యదర్శి డాక్టర్ సిరివెళ్ల ప్రసాద్, యువజన కాంగ్రెస్ రాష్ట్ర అధ్యక్షుడు రామారావు, స్టేట్ వర్కింగ్ ప్రెసిడెంట్ మస్తాన్వలి హాజరు అవుతాయని తెలిపారు. జిల్లాలో ఉన్నటువంటి నిరుద్యోగ యువత పార్టీ కార్యకర్తలు, నాయకులు వేలాదిగా పాల్గొని కార్యక్రమాన్ని కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఎస్సీ డిపార్ట్మెంట్ వర్కింగ్ ప్రెసిడెంట్ వద్దండి మల్లికార్జునరావు, పీసీసీ సభ్యులు సుబ్బారావు, జిల్లా ప్రధాన కార్యదర్శి దేవీ రెడ్డి ఆదినారాయణ రెడ్డి, జిల్లా ఐఎన్టియుసి అధ్యక్షులు ఉంగరాల శ్రీనివాసరావు, యువజన కాంగ్రెస్ నాయకులు సుభాని, కిషోర్, ప్రసాద్, పెరెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

# అంగన్‌వాడీల ఉద్యమాన్ని ఎస్మా చట్టం ఆపలేదు

## కేంద్ర కార్మిక సంఘాల జీవో కాఫీలు దగ్ధం




ఒంగోలు, మేజర్‌న్యూస్: అంగన్‌వాడీ ఉద్యమాన్ని ఎస్మా చట్టంతో ఆపలేరని నేతలు స్పష్టం చేశారు. ఆదివారం కేంద్ర కార్మిక సంఘాల ఆధ్వర్యంలో జీవో నెంబర్ 2 కాఫీలను దగ్ధం చేశారు. 27 రోజుల నుంచి నిరవధికంగా 1,06,000 మంది సమ్మె చేస్తుంటే రెండు మూడు సార్లు చర్చలు జరిపినప్పటికీ పురోగతి లేని పరిస్థితి కనబడుతోంది. ఉద్యమాన్ని నీరు కార్చటానికి సమ్మెను విరమింప చేయడానికి రకరకాల ప్రయత్నాలు ప్రభుత్వం చేసింది అయినప్పటికీ అంగన్వాడి ఉద్యోగులు సమ్మెను కొనసాగిస్తా ఉన్నారు. ప్రధాన డిమాండ్ 26000 ఇస్తేనే మేము కదులుతాం లేకపోతే కదలమని చెప్పి కూర్చున్న పరిస్థితి. ఈ నేపథ్యంలో రాష్ట్ర ప్రభుత్వం ఎస్మా చట్టాన్ని ప్రయోగించడం దుర్మార్గమైన విషయం ఈ దుర్మార్గాన్ని ఖండిస్తూ ఒంగోలు అద్దంకి బస్టాండ్ సెంటర్లో సిఐటియు ఏఐటియుసి ఐఎఫ్టియు కేంద్ర కార్మిక సంఘాల ఆధ్వర్యంలో జీవో నెంబర్ 2 ప్రతులను దగ్ధం చేశారు. ఈ కార్యక్రమంలో సిఐటియు జిల్లా కార్యదర్శి గంటెనపల్లి శ్రీనివాసులు, ఏఐటీయుసీ జిల్లా కార్యదర్శి కొత్తకోట వెంకటేశ్వర్లు, ఐఎఫ్టియు జిల్లా కార్యదర్శి ఆర్ మోహన్, ఏఐటియుసి నాయకులు పివిఆర్ చౌదరి, సర్దార్, హరి నారాయణ, ఆటో వర్కర్ సీనియర్ నాయకులు మహమ్మద్ బేగ్, తదితరులు పాల్గొన్నారు.




# 19వ రోజు చేరిన సమగ్ర శిక్ష ఉద్యోగుల సమ్మె

## దీక్షా శిబిరంలో మోకాళ్ల మీద కూర్చొని ఉద్యోగులు నిరసన

ఒంగోలు, మేజర్‌న్యూస్: డిమాండ్ల సాధనకై సమగ్ర శిక్ష ఉద్యోగులు చేపట్టిన సమ్మె ఆదివారానికి 19వ రోజుకు చేరింది. జేఏసీ నాయకులు శ్రీహరి అధ్యక్షతన వహించారు. ప్రకాశం భవనం వద్ద దీక్షా శిబిరంలో మోకాళ్ళ మీద కూర్చొని ఉద్యోగులు నిరసన తెలియజేశారు. యుటిఎఫ్ రాష్ట్ర గౌరవాధ్యక్షులు కొమ్మాజి శ్రీనివాసరావు మద్దతు తెలియజేశారు. షో కాజ్ నోటీసులకి టెర్మినేషన్‌కి భయపడాల్సిన అవసరం లేదు, మీ వెంట మేమున్నామంటూ ధైర్యం చెప్పారు. యుటిఎఫ్ జనరల్ సెక్రెటరీ వీరాంజనేయులు, జిల్లా గౌరవ అధ్యక్షులు రవి, సహ అధ్యక్షులు అబ్దుల్ హై కోశాధికారి చిన్నస్వామి టంగుటూరు మండల యూటీఎఫ్ నుంచి బ్రహ్మయ్య కార్యవర్గ సభ్యురాలు రాజసులోచన, వీరాంజనేయులు మద్దతు తెలియజేశారు. మండల జిల్లా సమగ్ర శిక్ష నాయకులు శ్రీనివాసులు శ్రీహరి వేణుబాబు సోమశేఖర్ వెంకటేశ్వర్లు ప్రభాకర్ నరేష్ బాబు శ్రీదేవి సుశీల రాణి వెంకటరత్నం వెంటనే షో కాజ్ నోటీసులు టెర్మినేషన్లు ఉపసంహరించుకోవాలని భయపెట్టే కొంది సమ్మెను ఉధృతం చేస్తామని హెచ్‌ఆర్ పాలసి వెంటనే అమలు చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ప్రధాన కార్యదర్శి కళ్యాణి మాట్లాడుతూ భవిష్యత్తులో ఇంకా మా పోరాటం ఉదృతం చేస్తామని, మా న్యాయమైన డిమాండ్లు పరిష్కరించే వరకు కూడా విరమించమని తెలియజేశారు.

# గంగమ్మ గుడికి గ్యాస్ స్టవ్, సిలిండర్ అందజేత



తాళ్లూరు, మేజర్‌న్యూస్: మండలంలోని తూర్పు గంగవరం గ్రామానికి చెందిన గుజ్జుల అంజిరెడ్డీ అమ్మవారి నైవేద్యం తయారుచేయుట కొరకు అన్నదాన సౌకర్యం కోసం ఒక గ్యాస్ పొయ్యి, గ్యాస్ సిలిండర్ అందజేశారని ఆలయ కమిటీ చైర్మన్ కోసనా గురుబ్రహ్మం తెలిపారు. ఆయన ఈ సందర్భంగా మాట్లాడుతూ ఆదివారం కావడంతో భక్తులు అమ్మవారిని అధిక సంఖ్యలో మహిళా భక్తులు పొంగళ్ళు పెట్టుకొని ధ్వజస్థంభం వద్ద కొబ్బరికాయలు కొట్టి మొక్కుల తీర్చుకున్నారు. వచ్చిన భక్తులకు ఎటువంటి అసౌకర్యం కలగకుండా అన్ని ఏర్పాట్లు చేయడం జరిగింది చైర్మన్ గురుబ్రహ్మం తెలిపారు. రికార్డ్ అసిస్టెంట్ కే.శ్రీనివాసరావు పాల్గొన్నారు.

# అంగన్వాడి ఉపాధ్యాయులు, వర్కర్లపై ఎస్మా చట్టం ప్రయోగం దుర్మార్గం:బిటిప

ఒంగోలు, మేజర్‌న్యూస్: గత 20 రోజుల నుండి తమ న్యాయమైన సమస్యల పరిష్కారం కోసం శాంతియుతంగా సమ్మె చేస్తున్నటువంటి అంగన్వాడీ ఉపాధ్యాయులు, వర్కర్లపై రాష్ట్ర ప్రభుత్వం నిరంకుశత్వంతో ఎస్మా చట్టం ప్రయోగించడం దుర్మార్గమని, ప్రభుత్వం ఇప్పటికైనా కళ్ళు తెరిచి వారి న్యాయమైన డిమాండ్లను వెంటనే పరిష్కరించి ఎస్మా చట్టాన్ని ఉపసంహరించుకొని, వారికి న్యాయం చేయాలని బహుజన టీచర్స్ అసోసియేషన్ ప్రకాశం జిల్లాఅధ్యక్ష ప్రధాన కార్యదర్సులు దద్దాల శ్రీనివాసులు, ఏల్చూరి మాధవరావు ఒక ప్రకటనలో ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. నాలుగు సంవత్సరాల నుండి ఇచ్చిన హామీలు నెరవేర్చకుండా తాత్సారం చేస్తున్నటువంటి ప్రభుత్వం ఉద్యోగ ఉపాధ్యాయుల యొక్క హక్కులను కాల రాయడం దారుణమని, వారి సమస్యల పరిష్కారం కోసం శాంతియుతంగా ఉద్యమాలు చేసే వాళ్ళ పైన ఉక్కు పాదం మోపడం సరికాదని, ఇప్పటికైనా ప్రభుత్వం తీరు మార్చుకోవాలని లేదంటే రాబోయే కాలంలో తగిన మూల్యం చెల్లించాల్సిన పరిస్థితి ఏర్పడుతుందనివారు హెచ్చరించారు.

**CHANGE OF NAME**

I, PATIBANDLA SIRISHA (OLD NAME ) D/o. RAGHAVA RAO, R/o D.No.14-48, Anubrolu Vari Palem, Korisapadu Mandal, Bapatla District, Andhra Pradesh, India, have changed my name to SIRISHA GADDIPATI (New Name) W/o.PRUDHVIRAJ CHOWDARY GADDIPATI. Henceforth I will be called SIRISHA GADDIPATI for all purposes.

# 27వ రోజుకు చేరిన అంగన్వాడీల సమ్మె



గిద్దలూరు, మేజర్‌న్యూస్: తమ న్యాయమైన డిమాండులను పరిష్కరించాలని అంగన్వాడీలు రాష్ట్రవ్యాప్తంగా చేస్తున్న సమ్మె 27వ రోజు కొనసాగింది. సమ్మెలో భాగంగా అంగన్వాడీల సమస్యలపై గిద్దలూరు నియోజకవర్గ శాసనసభ సభ్యులు అన్నా వెంకట రాంబాబు జోక్యం చేసుకొని రాష్ట్ర ముఖ్యమంత్రితో సంప్రదింపులు జరిపి సమస్యను పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ ఆదివారం గిద్దలూరు శాసనసభ సభ్యులు అన్నా వెంకట రాంబాబుకు అంగన్వాడీ వర్కర్లు ఆయాలు అర్జీ సమర్పించారు. ఈ సందర్భంగా రాష్ట్రవ్యాప్తంగా అంగన్వాడీలు గత 27 రోజుల నుంచి సమ్మె చేస్తుంటే డిమాండ్లను పరిష్కరించకపోగా తమపై ఎస్మా ప్రయోగించడం ఏమిటని తమపై అణిచివేతన ధోరణి ప్రదర్శిస్తుందని ఇప్పటికైనా గిద్దలూరు శాసనసభ్యులు గా స్పందించి మా సమస్యలను వెంటనే ప్రభుత్వం దృష్టికి తీసుకుని వెళ్లాలని ఎస్మాలు ఉపయోగించి ప్రభుత్వం తమపై ఉక్కుపాదం మోపిన వెనక్కి తగ్గేది లేదని వారు తెలిపారు. వెంటనే గిద్దలూరు శాసనసభ్యులు అన్నా వెంకట రాంబాబు స్పందించి తమ డిమాండ్లను ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్లి సాధ్యమైనంతవరకు తమ సమస్యను పరిష్కారం చేస్తానని తెలిపారు. ఈ కార్యక్రమంలో సిఐటియు నాయకులు టి.ఆవులయ్య, యూనియన్ నాయకురాలు డి.స్వర్ణ, మున్నా, వరలక్ష్మి, రమణమ్మ, అంగన్వాడీ కార్యకర్తలు, ఆయాలు పాల్గొన్నారు.

## ఎస్‌టియు నగరం మండల శాఖ ఏకగ్రీవం





నగరం, మేజర్‌న్యూస్ : ఎస్‌టియు నగరం మండల శాఖ అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులుగా తోట శివయ్య, మహ్మద్ ఇమాముద్దీన్‌ఖాదరిలు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఆదివారం మండల పరిధిలోని చినమట్లపూడి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో నిర్వహించిన ఎన్నికల్లో ఎస్‌టియు జోనల్ కన్వీనర్ టి తులసీదాస్ ఎన్నికల అధికారిగా, పరిశీలకులుగా సుబ్బారావులు వ్యవహరించారు. గౌరవ అధ్యక్షులుగా ఎ. అనిల్, ఆర్థిక కార్యదర్శిగా బాబురావు, సిపిఎస్ కార్యదర్శిగా పి. సురేష్, ఉపాధ్యక్షు లుగా వెంకటేశ్వర్లు, జిల్లా కౌన్సిలర్‌గా తుమ్మల సాంబ శివరావు, అబ్దుల్ రఖీత్, కార్యవర్గ సభ్యులుగా హరిప్ర సాద్‌లను ఏకగ్రీవంగా ఎన్నుకున్నట్లు ఖాదరి తెలిపారు.

## వృద్ధులకు స్వెట్టర్లు,పండ్లు ,అన్నదానం



కర్లపాలెం, మేజర్‌న్యూస్: కర్లపాలెం మండలం యాజలి గ్రామంలోని గుండ్రెడ్డి రామయ్య ,అప్పయ్య ,పుప్పాల బసవయ్య స్మారక వృద్దాశ్రమలో బాపట్ల లైన్స్ క్లబ్ మాజీ సెక్రటరీ దండే యజ్ఞనారాయణ ప్రియాంక దంపతుల కుమారుడు అద్విక్ పుట్టినరోజు సందర్భంగా వృద్దాశ్రమలోని వృద్ధులకు స్వెట్టర్లు, పండ్లు అన్నదానం నిర్వహించారు.వృద్ధుల ఆశీర్వచనాలు తీసుకొన్నారు.ఈ కార్యక్రమంలో గ్రామ ఉప సర్పంచ్, కాపు సంక్షేమ సంఘం బాపట్ల అధ్యక్షులు ఇక్కుర్తి శ్రీనివాసరావు పాల్గొన్నారు.

## ఇంటింటా అయోధ్య రామ మందిర అక్షింతలు పంపిణీ



కర్లపాలెం, మేజర్‌న్యూస్: అయోధ్య రామ మందిరం నుంచి కర్లపాలెం మండలం లోని గ్రామాలకు చేరుకున్న అక్షింతలు పలు గ్రామాలలో పంపిణీ కార్యక్రమం చేపట్టారు.ఆదివారం దమ్మన్నవారిపాలెం గ్రామంలో సర్పంచ్ గురపసాల వెంకటేశ్వరమ్మ ,మాజీ సర్పంచ్ అలపర్తి సాంబశివరావు ఆధ్వర్యంలో మహిళలు అక్షింతలు పంపిణీ కార్యక్రమం చేపట్టారు. ఈ నెల 22 న అయోధ్య రామ మందిరం ప్రారంభోత్సవం సందర్భంగా ఎవ్వరికి వారు 5 దీపాలను వెలిగించి రెండు పూజ మందిరంలోను ,రెండు దీపాలు వెలిగించి ద్వారం వద్ద ,ఒకటి తులసి చెట్టు వద్ద వెలిగించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో గురపసాల వెంకటేశ్వరరావు ( జగ్గయ్య ) ,మహిళలు పాల్గొన్నారు.

## డా" శివరామకృష్ణ కు పుట్టినరోజు శుభాకాంక్షలు తెలిపిన గౌడ నాయకులు



చెరుకుపల్లి, మేజర్ న్యూస్: పేదలకు అతి తక్కువ ఖర్చుతో వైద్యం అందిస్తున్న శ్రీ సూపర్ మల్టీ స్పెషాలిటీ హాస్పిటల్ డాక్టర్ బి శివరామకృష్ణ పుట్టిన రోజు సందర్భంగా చెరు కుపల్లి మండల పార్టీ ఉపాధ్యక్షులు వీరంకి వెంకట శివ, బలుసుల పాలెం గ్రామ టిడిపి అధ్యక్షులు పేరం శంకర బాబు, ఎల్ గుడారా వెంకయ్య ఆదివారం హాస్పటల్లో మర్యాదపూర్వకంగా కలిసి ఆయనకు జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు.

## అభివృద్ధి టీడీపీతోనే సాధ్యం



పామూరు, మేజర్‌న్యూస్: అభివృద్ధి, సంక్షేమం టిడిపితోనే సాధ్యం అని టిడిపి మండల అధ్యక్షులు పువ్వాడి వెంకటేశ్వర్లు అన్నారు. పట్టణంలోని శేషమహల్ కాంప్లెక్స్ లోని టిడిపి కార్యాలయంలో ఆదివారం సాయంత్రం కార్యకర్తలతో సమావేశం నిర్వహించారు. టిడిపి జాతీయ అధ్యక్షులు మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు తలపెట్టిన రా కదలిరా ఎన్నికల శంఖారావం బహిరంగ సభకు మండల పరిధిలోని గ్రామాల నుంచి వందలాది మంది కార్యకర్తలు తరలివచ్చి కనిగిరిలో జరిగిన బహిరంగ సభను విజయవంతం చేయడం పట్ల నాయకులకు, కార్యకర్తలకు, అభిమానులకు అభినందనలు తెలిపారు. మరో వంద రోజుల్లో తెలుగుదేశం పార్టీ అధికారంలోకి రాబోతుందన్నారు. ఈ కార్యక్రమంలో లక్ష్మీ నరసాపురం ఎంపీటీసీ సభ్యులు బొల్లా నరసింహారావు, టిడిపి మండల యువ నాయకులు యారవ శ్రీనివాసులు, సయ్యద్ అమీర్ బాబు, షేక్ గౌస్ బాషా, మన్నం రమణయ్య, పందిటి హరీష్, గుత్తి మహేష్, ఖాజా రసూల్, ఉప్పలపాటి హరిబాబు, పాలపర్తి వెంకటేశ్వర్లు, ఆర్‌ఆర్ రఫీ, మండ్లా రమణయ్య తదితరులు పాల్గొన్నారు.

## ఎస్మా చట్టం కాపీలను దగ్ధం చేసిన అంగన్‌వాడీలు



టంగుటూరు, మేజర్‌న్యూస్: రాష్ట్ర వ్యాప్తంగా గత 27 రోజుల నుండి అంగన్వాడీ కార్యకర్తలు తమ న్యాయమైన డిమాండ్ల సాధన కోసం అలుపెరగని చేస్తున్న పోరాటాలకు వ్యతిరేకంగా శనివారం రాష్ట్ర ప్రభుత్వం జీవో నెంబర్ 2 ఎస్మా చట్టాన్ని తీసుకొచ్చి అంగన్వాడీ కార్యకర్తల నిరాహార దీక్షలో నిరోధించే ప్రయత్నం చేసింది. ఈ సందర్భంగా టంగుటూరులోని ఐసిడిఎస్ ప్రాజెక్ట్ కార్యాలయం నందు అంగన్వాడీ కార్యకర్తలు దీక్షలను ముమ్మరం చేశారు. అనంతరం ర్యాలీగా బయలుదేరి ట్రంకు రోడ్డులోని నాలుగు కూడలి వద్ద ఎస్మా చట్టం కాపీలను అంగన్వాడి కార్యకర్తలు దగ్ధం చేశారు. ఈ సందర్భంగా అంగన్వాడి వర్కర్స్ యూనియన్ నాయకురాలు కె హేమలత పాల్గొని మాట్లాడుతూ 27 రోజుల నుండి అంగన్వాడీ కార్యకర్తలు తమ న్యాయమైన డిమాండ్ల సాధన కోసం దీక్షలు చేస్తుంటే రాష్ట్ర ప్రభుత్వం పరిష్కరించకపోగా అంగన్వాడీ కార్యకర్తలపై ఎస్మా చట్టం తీసుకురావటం బాధాకరం అన్నారు. ఇప్పటికైనా ప్రభుత్వం స్పందించి అంగన్వాడీ కార్యకర్తల తమ న్యాయమైన డిమాండ్లు నెంˊవేర్చి, ఐసిడిఎస్ నిధులను పెంచి అంగన్వాడీ కేంద్రాలను బలోపేతం చేయాలని ప్రభుత్వాన్ని ఆమె డిమా ండ్ చేశారు. ప్రభుత్వం అంగన్వాడీ కార్యకర్తల కష్ట సుఖాల ను తెలుసుకొని చర్చలు జరిపి సమస్యలను పరిష్కరించి అంగన్వాడీ కార్యకర్తలకు న్యాయం చేయాలని హేమలత ప్రభుత్వాన్ని కోరారు. ఈ కార్యక్రమంలో సిఐటియు నాయ కులు టి.రాము, వి.మోజెస్, అంగన్వాడి వర్కర్స్ యూని యన్ నాయకురాళ్లు బి.శేషమ్మ, పి.క్రాంతి, సుభాషిణి, ఏ. జ్యోతి, వై విజయ, డి.సునీత, ఆషా, టంగుటూరు, జరు గుమల్లి, సింగరాయకొండ అంగన్వాడి కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఎస్మాకు భయపడం



కంభం, మేజర్‌న్యూస్: ప్రభుత్వం అంగన్వాడీలపై ఎస్మా జీవో ప్రయోగించి కార్యకర్తలకు, ఆయాలకు భయపిస్తే భయపడేది లేదని ఎస్మా కాదు ఎన్కౌంటర్ చేసిన తగ్గేదేలే అని అంగన్వాడి తడాఖా ఏమిటో ప్రభుత్వానికి చూపిస్తామని అంగన్వాడీ కార్యకర్తలు ఆయాలు సవాల్ విసిరారు. ఈ కార్యక్రమంలో ఏఐటీయూసీ నాయకులు షేక్ మహమ్మద్ ఇబ్రహీం మాట్లాడుతూ అంగన్వాడి సమస్యలు తీర్చాలని గత 27 రోజులుగా సమ్మె చేస్తున్న ప్రభుత్వానికి కొద్దిగా అయినా కనికరము లేకుండా పోయినదని అంగన్వాడీ కార్యకర్తలపై ఎస్మా జీవో ప్రయోగించడం చాలా దారుణమని ప్రభుత్వం వెంటనే ఎస్మా చట్టాన్ని రద్దు చేసి అంగన్వాడి కార్యకర్తలకు న్యాయం చేయాలని అయన తెలిపారు. అంగన్వాడీ కార్యకర్తలకు ఆయాలు న్యాయం జరిగేంత వరకు ప్రభుత్వం చేస్తున్న జిమ్మికులకు భయపడేది లేదని అవసరమైతే అరెస్టులకు సిద్ధమై కోర్టుకు ఆశ్రయించటానికి సిద్ధంగా ఉన్నామని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో సిఐటియు నాయ కులుషేక్ అన్వర్ బాషా, ఏఐటియుసి అధ్యక్షురాలు సరళ, ఉపాధ్యక్షురా లు రాజేశ్వరి, శ్రీదేవి, ఆదిలక్ష్మి, శారద, సుబ్బమ్మ, మాధవి, తిరుపతమ్మ, మూడు మండలాల అంగన్వాడి కార్యకర్తలు హాజరయ్యారు.

## శ్రీరాముని అక్షింతలు పంపిణీ



గిద్దలూరు, మేజర్‌న్యూస్: పట్టణ బిజెపి నాయకులు అయోధ్య నుంచి వచ్చిన శ్రీరాముని అక్షింతలు గిద్దలూరు జర్నలిస్టు అసోసియేషన్ సభ్యులకు అందజేశారు. ఈ కార్యక్రమంలో పట్టణ బిజెపి అధ్యక్షుడు అప్పిశెట్టి ఉదయ శంకర్, జిల్లా ఉపాధ్యక్షులు భవనాసి వెంకట రామాంజనేయులు, ముప్పూరీ శ్రీనివాసులు తదితరులు పాల్గొన్నారు.

**ముండ్లపాడు గ్రామంలో....**



మండలంంలోని ముండ్లపాడు గ్రామంలో బిజెపి నాయకులు అయోధ్య నుంచి వచ్చిన శ్రీరాముని అక్షింతల పంపిణీ కార్యక్రమంలో పాల్గొనడం జరిగింది. ఈ కార్యక్రమంలో ముండ్లపాడు భారతీయ జనతా పార్టీ గిద్దలూరు రూరల్ అధ్యక్షుడు కాకనూరి తిరుపాల రెడ్డి, ప్రకాశం జిల్లా ఓబీసీ మోర్చా ప్రధాన కార్యదర్శి దూదేకుల బాదుల్లా పాల్గొని గ్రామంలోని ప్రతి ఇంటికి తిరిగి అయోధ్య నుండి వచ్చిన శ్రీరాముని అక్షింతలను పంపిణీ చేశారు.

## లబ్ధిదారులకు పింఛన్ల పంపిణీ

టంగుటూరు, మేజర్‌న్యూస్: నేడు స్థానిక మండల ప్రజా పరిషత్ కార్యాలయం వద్ద ఉదయం 11 గంటలకు ఎంపీడీవో పి.రత్నజ్యోతి అధ్యక్షతన నూతనంగా మంజూరైన లబ్ధిదారులకు రాష్ట్ర పురపాలక శాఖ మంత్రి సురేష్ చేతులు మీదుగా పింఛన్లు పంపిణీ జరుగునని ఎంపీడీవో రత్నజ్యోతి ఓ ప్రకట నలో తెలిపారు. ఈ కార్యక్రమంలో మండలంలోని అన్ని శాఖల అధికారు లు, ప్రజా ప్రతినిధులు, లబ్ధిదారులు పాల్గొని కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని ఎంపీడీవో రత్న జ్యోతి తెలిపారు.

## ఆలయ తూర్పు ముఖ ద్వారాన్ని ప్రారంభించిన ఎమ్మెల్యే అన్నా



గిద్దలూరు, మేజర్‌న్యూస్: పట్టణంలో వెలసిన ప్రముఖ శైవ క్షేత్రం శ్రీ పాతాళ నాగేశ్వరస్వామి ఆలయంలో పలువురు దాతల సహకారంతో నూతనంగా నిర్మించిన ఆలయ తూర్పు ముఖ ద్వారాన్ని గిద్దలూరు శాసనసభ్యులు అన్నా రాంబాబు ఆదివారం ప్రారంభించారు. అనంతరం ఆలయంలో ఎమ్మెల్యే అన్నా ప్రత్యేక పూజలు నిర్వహించారు. ముందుగా మేళతాలాలతో, వేద ఆశీర్వాదములతో ఆలయ కమిటీ సభ్యులు, ఆలయ పూజరులు ఎమ్మెల్యే అన్నాకు ఘన స్వాగతం పలికారు. అనంతరం ఆలయ కమిటీ సభ్యులు ఎమ్మె ల్యే అన్నా ను ఘనంగా సన్మానించారు. ఈ సందర్భం గా ఎమ్మెల్యేమాట్లాడుతూ ఆలయ అభివృద్ధికి సహ కారం అందిస్తున్న దాతలకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో పలువురు వైసీపీ నాయకులు, ప్రజా ప్రతినిధులు,దాతలు,ఆలయకమిటీ సభ్యులు,పాల్గొన్నారు.

# కోడికత్తి శీను కేసులో జగన్ కోర్టుకు రావాలి : నీలం

## 13న ఒంగోలులో సదస్సు, కరపత్రాలు ఆవిష్కరణ



ఒంగోలు, మేజర్‌న్యూస్: కోడి కత్తి కేసులో కోర్టుకి రావాలి జగన్ సాక్ష్యం చెప్పాలి జగన్ అనే అంశంపై ఈనెల 13న ఒంగోలులో నిర్వహిస్తున్న సదస్సు కరపత్రాలు దళిత నాయకులు విడుదల చేశారు. ఆదివారం స్థానిక సమితి కార్యాలయంలో జరిగిన ఈ కార్యక్రమంలో నీలం నాగేంద్రరావు, సృజన్ మాదిగ, చప్పిడి వెంగళ రావు, దారా అంజయ్యలు, తదితరులు మాట్లాడారు. కోడి కత్తి శీను కేసును జగన్ ప్రభుత్వం ఉపసంహరించుకోవాలని అనే డిమాండ్‌తో ఒంగోలులో ఈ నెల 13వ తేదీన సదస్సు జరుగుతుందని దళిత హక్కుల పరిరక్షణ సమితి అధ్యక్షులు నీలం నాగేంద్రరావు తెలిపారు. రాజ్యాధికారం స్వప్నించే అంబేద్కరిస్టులు దళితుల పై రాజ్య హింసకు వ్యతిరేకంగా కార్యక్రమాలు నిర్వహించాలన్నారు.అంబేద్కర్ రాజ్యాంగం మీద సమావేశాలు సమీక్షలు పెట్టె కమ్యూనిస్టు పార్టీ అనుబంధ సంఘాల నాయుకులు కోడి కత్తి శీను కేసుపై నోరు విప్పాలన్నారు. 5 సంవత్సరాల 2 నెలల 17 రోజులుగ బెయిల్ రాకుండా జైలులో ఉన్న జనపల్లి శ్రీనివాస్ రావు ఎస్సీ యువకుడిని విడుదల చేయాలన్నారు. ఏపీ సి ఎల్సి,మానవ హక్కుల వేదికలు కోడి కత్తి శీను కేసుపై గళం ఎత్తాలన్నారు.వైయస్సార్ పార్టీ కుట్రకు భలై జీవించే హక్కు కోల్పోయి జైల్లో మగ్గుతున్న కోడి కత్తి శీను కేసులో ముఖ్యమంత్రి జగన్ కోర్టుకు వచ్చి సాక్షం చెప్పాలని, లేదా కోడి కత్తి శీను కేసును ఉపసంహరించుకోవాలని దళిత నేత నీలం నాగేంద్ర రావు డిమాండ్ చేశారు. ఇటీవల ఎమ్మార్పీఎస్ ఉద్యమ కేసు లాంటివి 19 ఉపసంహరించుకున్న జగన్ ప్రభుత్వం 20వ కేసుగా కోడి కత్తి శీను కేసును కూడా ఉపసంహరించుకోవాలని ముఖ్యమంత్రి జగన్‌ను దళిత నాయకుల నీలం నాగేందర్రావు, సృజన్ మాదిగ దార అంజయ్య, చప్పిడి వెంగళరావులు డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో తానికొండ ఆనంద్, కాకుమాను రవి, తదితరులు పాల్గొన్నారు.



# దాచూరి రామిరెడ్డి విజ్ఞాన కేంద్రం మెడికల్ క్యాంప్‌కు విశేష స్పందన

ఒంగోలు, మేజర్‌న్యూస్ : రెండు నెలలకు ఒకసారి దాచూరి రామిరెడ్డి విజ్ఞాన కేంద్రం అధ్వర్యంలో జి.బి.అర్ ఫౌండేషన్ సహకారం తో నడపబడుచున్న రెగ్యులర్ మెడికల్ క్యాంపును ఆదివారం నగరంలోని డిఆర్‌ఆర్‌ఎం మున్సిపల్ హై స్కూల్‌లో నిర్వహించారు. ఈ మెడికల్ క్యాంపులో డా బి. హరిబాబు, డా రవితేజ, మొదలగు డాక్టర్ పాల్గొని వైద్య సేవలు అందించారు. ఈ మెడికల్ క్యాంపులో మొత్తం 1442 మంది పేషెంట్‌లు వైద్య సేవలు పొందారు. ఓపి, టెక్నికల్, ఫార్మసీ, రిజిస్ట్రేషన్, కౌన్సిలింగ్, సర్వీస్ విభాగాలలో 110 మంది వాలంటీర్స్‌గా పనిచేశారు. వారందరికీ విజ్ఞాన కేంద్రం తరపున ధన్యవాదాలు తెలియజేశారు. బిపి, షుగర్, ఫిట్స్, పక్షవాతం రోగులకు గత 8 సంవత్సరాలుగా ప్రతి 2 నెలలకు ఒకసారి దాచూరి రామిరెడ్డి విజ్ఞాన కేంద్రం అధ్వర్యంలో నడపబడుచున్న రెగ్యులర్ మెడికల్ క్యాంపు నిర్వహణ కోసం రూ 10 వేల రూపాయలు ఆర్థిక సహాయం అందజేసిన డాక్టర్ బి. జవహర్ (జవహర్ నర్సింగ్ హెూమ్, చీమకుర్తి)కి మెడికల్ క్యాంపు నిర్వహణ కమిటీకి మాదాల వెంకట్రావు ఒక ప్రకటనలో ధన్యవాదాలు తెలియజేశారు.

# అధిష్టానం ఆదేశిస్తే పోటీ చేస్తా

## వైసిపి జిల్లా కార్యవర్గ సభ్యులు బత్తుల ప్రసన్నకుమార్



నాగులుప్పలపాడు, మేజర్‌న్యూస్ : వైసీపీ అధిష్టానం ఆదేశిస్తే సంతనూతలపాడు నియోజకవర్గ నుండి వచ్చే సార్వత్రిక ఎన్నికల్లో పోటీ చేస్తానని వైసిపి జిల్లా కార్యవర్గసభ్యులు బత్తుల ప్రసన్నకుమార్ సూచించారు. నాగులుప్పలపాడు మండలం మద్దిరాలపాడు గ్రామంలోని వ్యవసాయ ఆధారిత కుటుంబంలో జన్మించిన బత్తుల ప్రసన్నకుమార్ అతి చిన్న వయసులోనే ప్రజల ఆశీస్సులు అందుకుంటున్నారు. గ్రామంతో పాటు మండలం, సంతనూతలపాడు నియోజకవర్గ పరిధిలో కష్టాల్లో ఉన్న ఎంతోమందికి తన వంతుగా సాయం అందించే గొప్ప మనసున్న వ్యక్తి, ఎన్నో పేద కుటుంబాలకు చేయూత అందించి పేదవారి ఇళ్లల్లో వెలుగులు నింపాలన్న లక్ష్యంతో బత్తుల ప్రసన్నకుమార్, ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రజల ఆరాధ్యదైవం దివంగత ముఖ్యమంత్రి వైయస్ రాజశేఖరరెడ్డి అడుగుజాడల్లో నడవాలని ఉద్దేశంతో, ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి స్థాపించిన వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీలో అలుపెరగక కృషి చేసి క్రియాశీలకంగా వ్యవహరించిన ఆయనకు సంతనూతలపాడు నియోజకవర్గ పరిధిలో పార్టీ నిర్ణయం మేరకు పార్టీ బలోపేతానికి తన వంతు కృషి చేస్తున్న ఆయనను పార్టీ అధిష్టానం గుర్తించి జిల్లా బాధ్యతలు అప్పగించింది. ఇచ్చిన బాధ్యతను నెరవేర్చే దిశగా నిత్యం ప్రజల్లో ఉంటూ, ప్రజా సమస్యల పట్ల ఆకర్షితుడై ప్రజల సూచనలు మేరకు రాబోయే 2024 ఎన్నికలలో సంతనూతలపాడు నియోజకవర్గం నుండి పోటీ చేసేందుకు సీఎం జగన్మోహన్‌రెడ్డి ఆదేశిస్తే నియోజకవర్గ పరిధిలో ప్రజలకు అందుబాటులో ఉండి నియోజకవర్గం అభివృద్ధికి కృషి చేస్తానని ఆయన చెప్పారు. నియోజకవర్గ పరిధిలోని ముఖ్యనాయకులు, వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు, అభిమానులు, నియోజకవర్గ ప్రజలందరికీ నిత్యం అందుబాటులో ఉండి వారి సమస్యల పట్ల చిత్తశుద్ధితో పనిచేస్తారని సీఎం జగన్మోహన్ రెడ్డి ఆదేశాల మేరకు నియోజకవర్గ అభివృద్ధికి పాటుపడతానని ఈ సందర్భంగా ఆయన తెలిపారు.

# 'ఎస్మా' చట్టాన్ని ప్రయోగించడం సిగ్గు చేటు

## 27వ రోజుకు చేరిన అంగన్‌వాడీల సమ్మె

## కలెక్టరేట్ దీక్షా శిబిరం వద్ద ఎస్మా చట్ట జీవో కాఫీలు దగ్ధం



ఒంగోలు, మేజర్‌న్యూస్: అంగన్‌వాడీలపై ఎస్మా చట్టాన్ని ప్రయోగించడం సిగ్గు చేటని జగన్ సర్కార్‌పై నేతలు ధ్వజమెత్తారు. ఆంధ్రప్రదేశ్ అంగన్వాడి వర్కర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ ఆధ్వర్యంలో జరుగుతున్న సమ్మె ఆదివారం 27వ రోజుకు చేరింది. ఈ సమ్మెలో భాగంగా ఆదివారం కార్యక్రమం 24 గంటల దీక్ష రెండో రోజు ఈ దీక్షలో మద్దిపాడు ప్రాజెక్టు నుంచి సోదరీమణులు కూర్చున్నారు. వారికి ఈ దీక్షలను యుటిఎఫ్ రాష్ట్ర గౌరవాధ్యక్షులు కామ్రేడ్ కొమ్మోజి శ్రీనివాసరావు ప్రారంభించారు. జిల్లా యుటిఎఫ్ అధ్యక్ష, కార్యదర్శులు డి. వీరాంజనేయులు, ఎస్. రవి, యుటిఎఫ్ జిల్లా నాయకులు ప్రసాద్, సయ్యద్ అబ్దుల్లా హాయ్, యుటిఎఫ్ రాష్ట్ర మహిళా కార్యదర్శి వర్గ సభ్యులు కామ్రేడ్ రాజ సులోచన, సిఐటియు జిల్లా అధ్యక్షులు కామ్రేడ్ కాలం సుబ్బారావు, సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి కామ్రేడ్ ఎం. రమేష్, శ్రామిక మహిళ కన్వీనర్ పి. కల్పనా, ఈ దీక్షలను పూలమాలలు వేసి ఈ దీక్షను ప్రారంభించారు. యుటిఎఫ్ రాష్ట్ర గౌరవ అధ్యక్షులు కామ్రేడ్ కొమ్మోజి. శ్రీనివాస్‌రావు మాట్లాడుతూ అంగన్వాడీల న్యాయమైన సమస్యలు ప్రభుత్వం పరిష్కరించకుండా 1,6,000 మంది మహిళలను రోడ్డు మీద పడేసి ఈరోజు ఎస్మా చట్టాన్ని ప్రయోగించడం చాలా దుర్మార్గమైన చర్య అన్నారు. అనంతరం యుటిఎఫ్ జిల్లా కార్యదర్శి డి. వీరాంజనేయులు, రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యురాలు సులోచన, సిఐటియు జిల్లా అధ్యక్షులు కామ్రేడ్ కాలం సుబ్బారావు సిపిఐ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు పివిఆర్ చౌదరి, అనంతరం ప్రభుత్వం తెచ్చినటువంటి ఎస్మా చట్టాన్ని జీవో నెంబర్ 2 కాపీలను తగలబెట్టారు. ఈ కార్యక్రమంలో సిఐటియు జిల్లా కార్యదర్శి బంక సుబ్బారావు, అంగన్వాడి నాయకులు ధనలక్ష్మి, కల్పన, కెవి సుబ్బమ్మ, అంగన్వాడీ యూనియన్ జిల్లా ప్రధాన కార్యదర్శి ఈదర అన్నపూర్ణ, అంగన్వాడి నాయకులు యుటిఎఫ్ నాయకులు, సిఐటియు నాయకులు ఎస్మా చట్టం జీవో కాపీలను దగ్ధం చేశారు.

# పేస్ ఎన్ఆర్ స్కూల్లో ముందస్తు సంక్రాంతి సంబరాలు





## వేడుకల్లో పాల్గొన్న మేయర్ గంగాడ సుజాత



ఒంగోలు, మేజర్‌న్యూస్: నగరంలోని రైల్వే స్టేషన్ రోడ్డు ఉపాస్ హాస్పిటల్ పక్కన ఉన్న పేస్ ఎన్ఆర్ స్కూల్లో ఆదివారం ముందస్తు సంక్రాంతి సంబరాలు అంబరాన్నంటాయి. తెలుగు సంస్కృతి, సంప్రదాయాలు ఉట్టిపడేలా ఉపాధ్యాయ బృందం సంప్రదాయ దుస్తులతో అందరిని ఆకట్టుకున్నారు. కరస్పాండెంట్ నాగేశ్వరరావు, సారథ్యంలో జరిగిన ఈ వేడుకల్లో మేయర్ గంగాడ సుజాత ముఖ్య అతిథిగా హాజరైయ్యారు. కరస్పాండెంట్ నాగేశ్వరరావు, మేయర్‌లు కోడి పందాలు వేసి ఉత్సాహంగా గడిపారు. ప్రజలందరికి ముందస్తు సంక్రాంతి శుభాకాంక్షలను తెలియజేశారు. ఈ కార్యక్రమంలో స్కూల్ ఉపాధ్యాయరాళ్లు, ఉపాధ్యాయులు, సిబ్బంది ఉన్నారు.

# ఘనంగా పూర్వ విద్యార్థుల సమ్మేళనం



ఒంగోలు, మేజర్‌న్యూస్: నగరంలోని డిఆర్ఎంఎం మున్సిపల్ హై స్కూలు సంతపేట నందు 1974 సంవత్సరంలో పదవ తరగతి చదివిన విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం ఘనంగా జరిగింది. ఈ సమా వేశానికి ముఖ్య అతిథులుగా ఆనాటి ఉపాధ్యాయులు సైన్స్ టీచర్ రామ్మోహన్రావు, ఇంగ్లీష్ టీచర్ కే కోటేశ్వరరావు, క్రాఫ్ట్ మాస్టర్ పి. నాగేశ్వరరావు హాజరై అప్పటి విద్యార్థినీ విద్యార్థులతో మాట్లాడుతూ 50 సంవత్సరాల క్రితం డిఆర్ఆర్ మున్సిపల్ హైస్కూల్లో విద్యను అభ్యసించిన విద్యార్థులుగా మిమ్మల్ని చూడటం చాలా ఆనందంగా ఉందని వారు తెలిపారు. అలాగే హాజరైన పూర్వ విద్యార్థులు సమాజంలో ప్రభుత్వ ఉద్యోగాలు చేసుకుంటూ వివిధ హెూదాలలో ఉన్న వారందరూ హాజరై ఆనాటి విద్యాబోధన ఆనాటి ముచ్చట్లు గుర్తు చేసుకుంటూ ఆనందంగా గడిపారు. అలాగే పాఠశాల అభివృద్ధికి అందరూ కట్టుబడి ముందుకు వెళ్లాలని నిర్ణయించారు. ఈ కార్యక్రమంలో ప్రస్తుత పాఠశాల ప్రధానోపాధ్యాయులు పి. వెంకట్రావు, కారుమూడి ఆంజనేయులు, దండు అంజిరెడ్డి, కారుమూడి మురళీకృష్ణ, కే.ఎలమంద, మలకలపల్లి వెంకటేశ్వర్లు, సిరాజ్, అచ్చుకోలు శంకర్, ఆరిగా మల్లీ, భవనం సుబ్బారెడ్డి, గోలి వెంకట్రావు తదితర పూర్వ విద్యార్థులు పాల్గొన్నారు. అనంతరం ఆనాటి ఉపాధ్యా యులను ఘనంగా సన్మానించుకొని 2025వ సంవ త్సరంలో జరిగే పాఠశాల 100సంవత్సరాల వార్షి కోత్సవాన్ని ఘనంగా నిర్వహించుకోవాలని నిర్ణయించారు.











# బటన్ నొక్కి సైకోను ఇంటికి పంపండి

**రంగుల పిచ్చోడు, పరదాల చాటు సీఎం జగన్‌రెడ్డి - జిల్లాలో పెద్దాయన బెట్టింగ్‌లు, పేకాటకే పరిమితం - కాపులను మోసం చేసిన జగన్‌రెడ్డి - అన్నదాతలకు గిట్టుబాటు ధరల్లేవు: గరికపాటి**

**గరికపాటి ఆధ్వర్యంలో రెండో రోజు జాతీయస్థాయి ఎడ్ల బల ప్రదర్శన - హెూరా హెూరీగా సాగుతున్న ఎడ్ల బల ప్రదర్శన - ముఖ్యఅతిథిగా హాజరైన జనసేన జిల్లా అధ్యక్షులు షేక్ రియాజ్**







దర్శి, మేజర్‌న్యూస్: అనాలోచిత నిర్ణయాలతో రాష్ట్రాన్ని అప్పుల పాల్జేశాడని, రాష్ట్రంలో విధ్వంసం తప్ప అభివృద్ధి లేదని అటువంటి సైకో జగన్‌రెడ్డిని ప్రజలందరూ ఈ.వి.ఎం బటన్ నొక్కి ఇంటికి పంపించాలని జనసేన జిల్లా అధ్యక్షులు షేక్ రియాజ్ పిలుపునిచ్చారు. దర్శిలో జనసేన నాయకులు గరికపాటి వెంకట్ జాతీయ స్థాయి ఎడ్ల బల ప్రదర్శన రెండో రోజు ఆయన ముఖ్యఅతిథిగా ప్రసంగించారు. రియాజ్ మాట్లాడుతూ సైకో జగన్ రెడ్డి రాష్ట్ర ఆర్థిక వ్యవస్థలను నాశనం చేసారని, ప్రజా సమస్యలు గాలికొదిలేసి ప్రజాధనంతో ఇతర దేశాలలో తిరుగుతున్నారని విమర్శించారు. జగన్, వైసిపి నేతల ఆగడలు రోజురోజుకు పెరిగిపోతున్నాయన్నారు. ప్రజలు జీవితాలతో చెలగాటం ఆడుతున్నారని, రాష్ట్రంలో ఆయన చేసిన అభివృద్ధి ఏమి లేదని దుయ్యబట్టారు. ఎస్సీ, ఎస్టీ, ముస్లిం మైనారిటీ లపై వైకాపా నేతలు దాడులు చేస్తున్నారని, ఎస్సీ యువకుడిని వైకాపా ఎమ్మెల్సీ చంపి డోర్ డెలివరీ చేశారని ఆవేదన వ్యక్తం చేశారు. యువత కు జాబ్ క్యాలెండర్ అని చెప్పి ఒక్క ఉద్యోగం కూడా ఇచ్చిన దాఖాలాలు లేవని ఆందోళన వ్యక్తం చేశారు. ప్రజా సమస్యలు పట్టించుకోని ముఖ్యమంత్రి జగన్ అని ఇటువంటి ముఖ్యమంత్రి ఎక్కడా ఉండడని, సైకో జగన్ రెడ్డి దృష్టిలో అభివృద్ధి అంటే యువతకు గంజాయి నేర్పటం, నకిలీ మద్యం తాగించటం అన్నారు. జగన్‌రెడ్డి రోడ్డుపై తిరగడాని రోడ్డు పైకి వస్తే పరదాలు కట్టుకొని తిరగడం తప్ప ప్రజలు సమస్యలు పట్టవని, 5 కిలోమీటర్లకు కూడా హెలికాప్టర్ వాడిన ముఖ్యమంత్రి జగన్ అని, ప్రజలు సొమ్ము ఏ విధంగా దుర్వినియోగం చేస్తున్నారో అర్థమైందని దుయ్యబట్టారు. జగన్ రెడ్డి రంగుల పిచ్చోడాని, ప్రభుత్వ కార్యాలయాలకు పార్టీ రంగులు వేయటం, రైతుల పట్టాదారు పాసు పుస్తకాలపై జగన్ బొమ్మ వేసుకోవటం ఏంటని ప్రశ్నించారు. రాష్ట్రంలో కాపులను మభ్య పెట్టి గత ఎన్నికల ఓట్లు వేయించుకొని వారిని మోసం చేసిన ఘనత జగన్ రెడ్డికే దక్కుతుందని జనసేన జిల్లా అధ్యక్షులు షేక్ రియాజ్ అన్నారు. జిల్లాలో పెద్దాయన, మాజీ మంత్రి ఆయనకు సమస్యలు పట్టవని, ఆయనే స్వయంగా నేను పేకాట, బెట్టింగ్‌లు ఆడుతానని స్వయంగా చెప్పారని ఇటువంటి నాయకులకు పేకాట ఆడుకోవటానికే సమయం సరిపోతుందని, ప్రజా సమస్యలు పరిష్కరించే తీరిక వుండదన్నారు. ఇటువంటి నాయకులకు ఓటు వేయటం మనం చేసిన పెద్ద తప్పు అని అన్నారు. ఒక్క ఛాన్స్ అని జగన్ రెడ్డి ప్రజలను మోసం చేసి ఓట్లు వేయించుకున్నారని, ఆయనను నమ్మే స్థితిలో ప్రజలు లేరని అన్నారు. కాపులకు చంద్రబాబు హయాంలో ఇచ్చిన రిజర్వేషన్‌లు కూడా తీసివేసిన ఘనుడు జగన్ రెడ్డి అన్నారు. రాష్ట్రం అభివృద్ధి, ప్రగతి పథంలో నడవాలంటే చంద్రబాబు, పవన్ కళ్యాణ్‌తోనే సాధ్యమని తెలియజేశారు. మరో వంద రోజుల్లో జనసేన, టిడిపి కూటమితో ప్రభుత్వం ఏర్పడబోతోందని చెప్పారు. జాతీయ స్థాయిలో ఎడ్ల బల ప్రదర్శనను ఏర్పాటు చేసిన గరికపాటి వెంకట్‌ను ఆయన అభినందించారు.

## అన్నదాతలకు గిట్టుబాటు ధరల్లేవు: గరికపాటి

అతివృష్టి, అనావృష్టిలతో రైతులు ఇబ్బందిపడుతున్నారని, నానా తిప్పలు పడుతూ పండించిన పంటకు గిట్టుబాటు ధరలు లేక ఇబ్బంది పడుతున్నారని, గ్రామాలలో ఆర్.బి.కె లు అందులో పని చేస్తున్న ఉద్యోగులు ఉత్సవ విగ్రహాలుగా ఉన్నారని దర్శి జనసేన నాయకులు గరికపాటి వెంకట్ అన్నారు. రైతులకు వర్తించే క్రాప్ ఇన్సూరెన్స్‌కు సంబంధించి





రాష్ట్రం కట్టాలసిన వాటా కూడా కట్టకపోవడంతో రైతులకు ఇన్సూరెన్స్ వర్తించలేదని ఆవేదన వ్యక్తం చేశారు. మన రాష్ట్రంలోని అన్నదాతలు దేశానికే అన్నం పెడుతున్నారని అటువంటి రైతులను ఇబ్బందిపెట్టిన జగన్ ప్రభుత్వానికి పుట్టగతులు ఉండవని దుయ్యబట్టారు. సైకో జగన్ రెడ్డి తీసుకున్న నిర్ణయాల వలన రాష్ట్ర ఆర్థిక పరిస్థితి దెబ్బతిందన్నారు. జనసేన దర్శి నియోజకవర్గ ఇంచార్జి బోటుకు రమేష్ మాట్లాడుతూ చదువుకున్న యువతకు ఉద్యోగ, ఉపాధి అవకాశలు లేకుండా చేసారని, రాష్ట్రానికి వచ్చిన పలు కంపెనీలు జగన్‌రెడ్డి అడిగే వాటాలకు బయపడి పారిపోయారన్నారు.

## నాలుగు పళ్ళు సైజ్ విభాగం విజేత కొప్పురావూరు

జనసేన నాయకులు గరికపాటి వెంకట్ జాతీయి స్థాయిలో ఎడ్ల బల ప్రదర్శనలో 38 ఎడ్ల జతలు పాల్గొన్నాయి. అందులో గుంటూరు జిల్లా పెద్దకాకాని మండలం కొప్పురావూరు గ్రామానికి చెందిన తోట శ్రీనివాసరావు ఎడ్ల జత 4269 అడుగులు లాగి మొదటి బహుమతిని కైవసం చేసుకున్నాయి. రెండో బహుమతి గుంటూరు జిల్లా తుళ్లూరు మండలం పెద్దపరిమికి చెందిన మోదుగుల రామిరెడ్డి ఎడ్ల జత 4202.9 అడుగులు లాగి ద్వితీయ స్థానాన్ని దక్కించుకున్నారు. మెమోంట్, గరికపాటి వెంకట్ అందచేసి సన్మానించారు. తృతీయ బహుమతి జనసేన నాయకులు గరికపాటి వెంకట్ ఎడ్ల జత 4202.5అడుగులు లాగయి. నాలుగోవ స్థానాన్ని గుంటూరు జిల్లా మెడికొండూరు మండలం సరిపూడి గ్రామానికి చెందిన శాఖమూరి రామ కోటయ్య, వెదుళ్లపల్లి శ్రీనివాసరావులకు చెందిన ఉమ్మడి జత 4200 అడుగులు దూరం లాగాయి. పల్నాడు జిల్లా గురజాలకు చెందిన లింగా అంజయ్య చౌదరి ఎడ్ల జత 4131 అడుగుల దూరాన్ని లాగి ఐదో స్థానాన్ని దక్కించుకున్నాయి. గుంటూరు జిల్లా పెదకాకాని మండలం కొప్పు రావూరుకు చెందిన తోట శ్రీనివాసరావుకు చెందిన ఎడ్ల జత 4110 అడుగుల దూరాన్ని లాగి ఆరో స్థానాన్ని దక్కించుకున్నాయి. ప్రకాశం జిల్లా యర్రగొండపాలెం మండలంలోని గొల్లవిడిపి గ్రామానికి చెందిన పునాటి శ్రీనివాసరెడ్డికి చెందిన ఎడ్ల జత 3908 అడుగుల దూరాన్ని లాగి ఏడో స్థానాన్ని దక్కించుకున్నాయి. నంద్యాల జిల్లా నందికొట్కూరు మండలం కొణిదెల గ్రామానికి చెందిన బత్తుల జనార్ధన్‌కు చెందిన ఎడ్ల జత 3773 అడుగులు లాగి ఎనిమిదో స్థానాన్ని దక్కించుకున్నాయి. గుంటూరు జిల్లా పెదకాకాని మండలం తక్కెళ్లపాడు గ్రామానికి చెందిన నందిపాటి శ్రీజరికి చెందిన ఎడ్ల జత 3681 అడుగులు దూరని లాగి తొమ్మిదో బహుమతిని కైవసం చేసుకున్నారు. విజేతలైన ఎడ్ల జత యజమానులను గరికపాటి వెంకట్ ఘనంగా సన్మానించారు.

## దర్శిలో తిరునాళ్ల వాతావరణం

దర్శి జనసేన నాయకులు గరికపాటి వెంకట్ జాతీయ స్థాయిలో ఒంగోలు జాతి ఎడ్ల బల ప్రదర్శనను ఏర్పాటు చేశారు. ఈ నాలుగు సైజ్ లకు సంబంధించి 150 జతలు రైతులు పోటీలో పాల్గొనేందుకు తమ పేర్లు నమోదు చేసుకున్నారు. ఇంకా వీటి సంఖ్య పెరిగే అవకాశం ఉందని న్యాయనిర్ణేతలు తెలిపారు. ఒక వైపు జాతీయ స్థాయి ఒంగోలు జాతి ఎడ్ల బల ప్రదర్శన, మరో వైపు విద్యుత్ ప్రభను ఏర్పాటు చేసి దానిపై సంస్కృతి కార్యక్రమాలను ఏర్పాటు చేశారు. ప్రభ వద్ద యువత డాన్స్‌లు చేస్తూ దర్శిలో తిరునాళ్ల వాతావరణం నెలకొందని అంటున్నారు.









## సరిరారు ఆయనకెవ్వరూ..



జాతీయ స్థాయి ఒంగోలు జాతి ఎడ్ల బల ప్రదర్శనలను నిర్వహించడంలో రాధా కృష్ణకు ఆయనకు ఆయనే సాటి అని పందెం ఎడ్లను మేపేవారు, ప్రేక్షకులు అంటున్నారు. కృష్ణా జిల్లా పెనుమాత్స గ్రామానికి చెందిన సూరపనేని రాధాకృష్ణ ఒంగోలు జాతి ఎడ్ల బల ప్రదర్శనలకు జడ్జి గా వ్యవహరిస్తున్నారు. ఆంధ్రాతో పాటు తెలంగాణ, కర్ణాటకలో జరిగే ఎడ్ల బల ప్రదర్శన జడ్జిగా వ్యవహరిస్తూ ఉంటారు. ఇప్పటికే వెయ్యికి పైగా పోటీలకు జడ్జిగా వ్యవహరించారు. ఉన్నత చదువులు చదువుకొని అగ్నిమాపకశాఖలో ప్రభుత్వ ఉద్యోగం వచ్చినప్పటికీ ఒంగోలు జాతి ఎడ్లపై ఉన్న మక్కువతో ఉద్యోగానికి వెళ్ళలేదు. పందెపు ఎడ్లు మేపేవారికి సూచనలు, సలహాలు ఇస్తూ ఒంగోలు జాతి ఎడ్ల ఖ్యాతిని విస్తరించటానికి తన వంతు ప్రయత్నం చేస్తున్నారు రాధాకృష్ణ.



## అభివృద్ధి, సంక్షేమం వైసీపీ ప్రభుత్వ లక్ష్యం: ఎమ్మెల్యే బుర్రా



సి.ఎస్.పురం, మేజర్‌న్యూస్: రాష్ట్రంలో గ్రామాల అభివృద్ధికి ప్రజాసంక్షేమానికి ముఖ్యమంత్రి జగన్మోహనరెడ్డి నాయకత్వంలో వైసీపీ ప్రభుత్వం అధిక ప్రాధాన్యత ఇస్తున్నట్లు కనిగిరి శాసనసభ్యులు బుర్రా మధు సూదన్ యాదవ్, పలువురు నాయకులు అన్నారు. శనివారం సాయంత్రం మండలంలోని రెడ్డిగారి కొత్తపల్లె పంచాయితీలో రెడ్డిగారిపల్లె గ్రామంలో నూతనంగా 10లక్షల రూపాయలతో నిర్మించిన అంతర్గత సిమెంట్ రహదారి, 8లక్షలతో నిర్మించిన కల్వర్టు, నాడు నేడు పథకం కింద 10.26 ఆధునీకరించిన ప్రాథమిక పాఠశాలను సర్పంచ్ అంబాల లక్ష్మీదేవి, ఉపసర్పంచ్ దుద్దుకూరు శ్రీనివాసులు అధ్వర్యంలో ఎమ్మెల్యే, నాయకులు ప్రారంభించారు.ఈసందర్భంగా ఎమ్మెల్యే నాయకులు మాట్లాడుతూ రాష్ట్రంలో అభివృద్ధి సంక్షేమ రంగాన్ని రెండుకళ్లలా చూస్తూ నిరంతరం రాష్ట్రాభివృద్ధి ప్రజాసంక్షేమం కోసం శ్రమిస్తూ ప్రజలు నచ్చిన మెచ్చిన విధంగా జనరంజక పాలన అందిస్తున్న ఏకైక ముఖ్యమంత్రి జగన్మోహనరెడ్డి అని నాడు నేడు పథకం ప్రవేశపెట్టి పాఠశాలలు అంగన్వాడీ కేంద్రాలు, ఆరోగ్య కేంద్రాలు ఆధునీ కరించి అన్ని వసతులు కల్పిస్తున్నారని గ్రామస్థాయిలో ప్రజలకు అందుబాటు లో ఉండే విధంగా సచివాలయ వ్యవస్థ ఏర్పాటు చేసి సచివాలయ, గ్రామీణ వైద్యశాల, రైతు భరోసా కేంద్రాలు, పాలడైరీ కేంద్రాల భవనాలు నిర్మించి గ్రామాలను పట్టణాలుగా తీర్చిదిద్దారని రాష్ట్రం మరింత అభివృద్ధి జరగాలన్న సంక్షేమ పథకాలు అమలు చేయాలన్న వైసీపి ప్రభుత్వంతోనే సాధ్యమని ప్రజలు గమనించి వైసీపికి అండగా నిలబడి మద్దతిచ్చి ఆశీర్వదించి ఎన్నికల్లో భారీమె జారిటీతో గెలిపించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే బుర్రా, జడ్పీ టిసి మేకల శ్రీనివాసులు యాదవ్, సర్పంచ్ అంబాల లక్ష్మీదేవి, ఉపసర్పం చ్ దుద్దుకూరు శ్రీనివాసులు, కె.అగ్రహారం, బోయమడుగుల సర్పంచులు చీర్లదిన్నె రాధ, లక్ష్మీనారాయణ, చిరంజీవి, నాయకులు భువనగిరి వెంకటయ్య, అంబాల చిన వెంకటరెడ్డి, ఎ.శేఖర్ రెడ్డి, రామ కృష్ణారెడ్డి, గ్రామస్థులు, సచివాలయం సిబ్బంది, వాలంటీర్లు పాల్గొన్నారు.

## మృతి చెందిన కుటుంబానికి ఆర్థిక సాయం చేసిన: అనగాని



చెరుకుపల్లి, మేజర్‌న్యూస్: మండలంలోని గుళ్ల పల్లి గ్రామానికి చెందిన దివి రమాదేవి ఇటీవల అనారోగ్యంతో మృతి చెందింది. ఈ విషయం తెలుసుకున్న రేపల్లె శాసనసభ్యులు అనగాని సత్యప్రసాద్ కుటుంబ ఖర్చుల నిమిత్తం ఆర్థిక సహాయం ఆదివారం గ్రామ టిడిపి నాయకులు ద్వారా అందజేశారు. ఈ కార్యక్రమంలో బాపట్ల పార్లమెంట్ తెలుగు యువత అధ్యక్షులు ఉప్పాల సాంబశివరావు, మండల తెలుగు యువత అధ్యక్షులు కాటూరి నాగేశ్వరావు, కాటూరి ఏడుకొండలు, తాత సీత॰య్య, మోర్ల సీతారామయ్య గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## చంద్రబాబును కలిసిన పువ్వాడి వెంకటేశ్వర్లు



పామూరు, మేజర్‌న్యూస్: తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షులు మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడును టిడిపి మండల అధ్యక్షులు పువ్వాడి వెంకటేశ్వర్లు కలిశారు. రా కదలిరా ఎన్నికల శంఖారావం పూరించడానికి చంద్రబాబు కనిగిరికి వచ్చిన సందర్భంగా కనిగిరి టిడిపి కార్యాలయంలో కలిశారు. ఎన్నికలకు మరో వంద రోజులు సమయం మాత్రమే ఉందని కలిసికట్టుగా పనిచేసి సైకో పాలనను ఇంటికి పంపించి సైకిల్ పాలనను అధికారంలోకి తీసుకొచ్చేందుకు సైనికుల్లా పని చేయాలని సూచించారు. నాటి టిడిపి ప్రభుత్వంలో జరిగిన అభివృద్ధే తప్పా వైకాపా పాలనలో గ్రామాలలో అభివృద్ధి జరిగిన దాఖలాలు లేవని ఎన్నికలు ఎప్పుడు వచ్చినా తెలుగుదేశం పార్టీని గెలిపించేందుకు ప్రతి కార్యకర్త సిద్ధంగా ఉన్నారని చంద్రబాబుకు సూచించారు.

## శ్రీనారాయణస్వామి దేవస్థానంలో విశేష పూజలు



సి.ఎస్.పురం, మేజర్‌న్యూస్: ప్రసిద్దిగాంచిన ప్రముఖ పుణ్యక్షేత్రమైన శ్రీమిట్టపాలెం నారాయణస్వామి దేవస్థానం నందు ఆదివారం విశేషపూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఉదయం దేవస్థానం ఆవరణలో ప్రత్యేకంగా అలంకరించిన పీఠంపై స్వామివారికి పంచామృత ఫలాభిషేకం పూజలు నిర్వహించి అనంతరం స్వామివారి మూలవిరాట్టు, ఇతర దేవతామూర్తులను పట్టువస్త్రాలు పూలమాలలతో అలంకరణచేసి దేవస్థానం అర్చకులు యం.ప్రసాదుశర్మ అధ్వర్యంలో ప్రత్యేక పూజలు నిర్వహించి భక్తులకు తీర్థప్రసాదాలు అందజేశారు. అనంతరం దేవస్థానం కళామండపంలో గోమాతను పూజించి గోపూజ కార్యక్రమం నిర్వహించి తదుపరి దేవస్థానం వారి అధ్వర్యంలో భక్తులతో కలిసి స్వామివారికి మహానైవెద్యం సమర్పించి కర్పూర హారతులు ఇచ్చారు. అనంతరం దేవస్థానం ఆధ్వర్యంలో దాతల సహకారంతో భక్తులకు భోజనవితరణ కార్యక్రమం నిర్వహించారు. ఈ పూజా కార్యక్రమాల్లో దేవస్థానం కార్యనిర్వహణాధికారి జి.రమణారెడ్డి, నల్లమడుగుల యంపిటిసి ముడుమాల ఆర్.నారాయణరెడ్డి, నాయకులు బొర్రాజు రమణయ్య, లక్ష్మయ్య, దేవస్థానం సిబ్బంది, భక్తులు పాల్గొన్నారు.

## ఈ రాష్ట్రానికి చంద్రబాబు సేవలు అవసరం: వెంకట్



చెరుకుపల్లి, మేజర్‌న్యూస్: ఈ రాష్ట్రానికి చంద్రబాబు నాయుడు అవసరం ఎంతైనా ఉంది అని మాజీ మండల వైస్ ప్రెసిడెంట్ గడ్డిపాటి వెంకటేశ్వరరావు అన్నారు. ఆదివారం మండలంలోని గూడవల్లి గ్రామంలో బాబు షూరిటీ భవిష్యత్ గ్యారంటీ కార్యక్రమాన్ని ఆయన ఆధ్వర్యంలో నిర్వహించారు. ముందుగా గ్రామంలో బాబు షూరిటీ భవిష్యత్ గ్యారెంటీ లోని పథకాలను ప్రజలకు వివరిస్తూ కరపత్రాలను ప్రజలకు పంపిణీ చేస్తూ ముందుకు సాగారు. అనంతరం ఆయన విలేకరులతో మాట్లాడుతూ పార్టీ పిలుపుమేరకు శాసనసభ్యులు అనగాని సత్యప్రసాద్ ఆదేశాలతో ఈ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నామని తెలిపారు. చంద్రబాబు నాయుడు ప్రవేశపెట్టిన మినీ మేనిఫెస్టోలోని పథకాలు బడుగు బలహీన వర్గాలకు ఆర్థికంగా ఉపయోగపడతాయని ఆయన తెలిపారు. కావున 2024 ఎలక్షన్లో తెలుగుదేశం పార్టీకి ఓటు వేసి చంద్రబాబును సీఎం చేద్దామని ఆయన పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షుడు మల్లాది రామకృష్ణ, 213 బూత్ కన్వీనర్ కేశన సత్యనారాయణ,మాజీ సర్పంచ్ వీరంకి సాంబశివరావు,వైస్ ప్రెసిడెంట్ కోటేశ్వరరావు తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.

## మంత్రిని కలిసిన పీడీసీసీ బ్యాంకు చైర్మన్ ప్రసాద్ రెడ్డి



కనిగిరి, మేజర్‌న్యూస్: రాష్ట్ర వ్యవసాయ సహకార మార్కెటింగ్ శాఖ మంత్రి కాకాని గోవర్ధన్ రెడ్డిని వారి నివాసంలో పిడిసిసి బ్యాంకు చైర్మన్ వైఎం ప్రసాద్ రెడ్డి ఆదివారం మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సంధర్భంగా మంత్రికి పుష్ప గుచ్చం అందజేసి శాలువాతో సత్కరించి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సంధర్భంగా ప్రకాశం జిల్లాలో సహకార బ్యాంకు నూతన భవనాల నిర్మాణానికి, కొత్త బ్రాంచ్‌ల అభివృద్ధికి తోడ్పాటు నందించాలని మంత్రిని కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా రైతు అధ్యక్షులు సూరసాని మోహన్ రెడ్డి, అడ్వకేట్ ఏజిపి సానికొమ్మ శ్రీనివాసులు రెడ్డి,షేక్ ఫయాజ్, వై.శ్రీకాంత్ రెడ్డి, సెరికల్చర్ రిటైర్డ్ అధికారి ఉడుముల లక్ష్మీనారా యణ రెడ్డి, ముత్యాల సుధాకర్ రెడ్డి ఉన్నారు.

## మున్సిపాలిటీ చెత్త తరలించే వాహనాన్ని అడ్డుకున్న కార్మికులు



కనిగిరి, మేజర్‌న్యూస్: మున్సిపాలిటీలో చెత్తను తరలించే వాహనాన్ని పారిశుద్ధ కార్మికులు అడ్డుకొని నిరసన తెలిపారు. ఆదివారం కనిగిరి మున్సిపాలిటీ కార్యాలయం ఎదుట ఏఐటియుసి, సిఐటియు యూనియన్ల కార్మికులు చెత్తను తరలించే వాహనానికి అడ్డుగా రోడ్డుపై పడుకొని నిరసనకు దిగారు. ఈ సందర్భంగా మున్సిపల్ చైర్మన్ అబ్దుల్ గఫార్, కార్మిక సంఘాల నాయకులు మధ్య కాసేపు వాగ్వాదం జరిగింది. ఈ సందర్భంగా ఏఐటీయూసీ, సిఐటియు సయ్యద్ యాసిన్, పిసి కేశవరావులు మాట్లాడుతూ సమాన పనికి సమాన వేతనం, ఉద్యోగ భద్రతతో పాటు కార్మికులకు ఇళ్ల స్థలాలు, బేసిక్ వంటివి చెల్లించాలన్నారు. ప్రభుత్వం ఇచ్చిన హామీలను నెరవేర్చకపోవడంతోనే మున్సిపల్ కార్మికులు సమ్మెకు దిగారని ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి చేతకానితనం వల్లే గ్రామాలు చెత్తాచెదారంతో మురికి కూపాలుగా మారాయి అన్నారు. సత్వరమే మున్సిపల్ కార్మికుల సమస్యలను పరిష్కరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో కనిగిరి నియోజకవర్గం గుజ్జుల బాలిరెడ్డి, మున్సిపల్ వర్కర్స్ యూనియన్ అధ్యక్ష కార్యదర్శులు ఆలూరి కోటయ్య, సియాద్రి అశోక్, నాసర్, కిరణ్, పవన్ కుమార్, మస్తాన్, రవి, తాజుద్దీన్, మధు, మస్తాన్ వలి, ఐజక్, సామ్యేలు, సుబ్రహ్మణ్యం, ఖాసింపీరా, చంద్రమోహన్, యేసుబాబు, మూర్తి, ఇమాం హుస్సేన్, ఇతర కార్మికులు పాల్గొన్నారు.

## పర్యావరణ పరిరక్షణ మనందరి బాధ్యత



కనిగిరి, మేజర్‌న్యూస్: పర్యావరణ పరిరక్షణకు ప్రతి ఒక్కరూ పాటుపడాలని చిన ఇర్లపాడు సర్పంచ్ దానమ్మ అన్నారు. మండలంలోని చిన ఇర్లపాడు గ్రామంలో ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్ వి.రామరాజు ఆధ్వర్యంలో ప్రభుత్వ జూనియర్ కళాశాల ఎన్ఎస్ఎస్ టీం స్పెషల్ క్యాంప్ నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా పర్యావరణ పరిరక్షణపై ప్రజల్లో అవగాహన కార్యక్రమం మరియు పర్యావరణ ర్యాలీ నిర్వహించారు. ప్రిన్సిపాల్ పి.రమణారెడ్డి మాట్లాడుతూ పర్యావరణాన్ని రక్షించకపోతే భవిష్యత్తులో చాలా ఇబ్బందులు పడతామని తెలిపారు. ఈ కార్యక్రమం లోఉపసర్పంచ్ కృష్ణారెడ్డి,యూపీ స్కూల్ హెచ్ఎం వి.ప్రసాద్, ఉపాధ్యాయులు రఫీ, కళాశాల అధ్యాపకులు కోటి, సాహెబ్, విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

## కదిరి బాబురావు కళాశాల విద్యార్థుల పారిశుద్ధ్య నివారణ పనులు



సి.ఎస్.పురం, మేజర్‌న్యూస్: మండలంలోని కదిరి బాబురావు వ్యవసాయ కళాశాల నాలుగవ సంవత్సరం చదువుతున్న విద్యార్థుల అధ్వర్యంలో జాతీయ సేవా పథకం కార్యక్రమంలో భాగంగా నాలుగవ రోజు ఆదివారం శీలంవారిపల్లె గ్రామంలో పారిశుద్ధ్య నివారణ కార్యక్రమంలో భాగంగా రహదారుల వెంబడి పిచ్చిమొక్కలు తొలగింపు, కలుపు నివారణకు స్ప్రేయింగ్, పాఠశాలకు రంగుల అలంకరణ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ముందుగా విద్యార్థులు గ్రామంలో అడ్వైజర్ అసిస్టెంట్ ప్రొఫెసర్ జనార్ధన్ అధ్వర్యంలో ర్యాలీ నిర్వహించి పారిశుద్ధ్య నివారణ పనులపై గ్రామస్థులకు అవగాహన కల్పించి ప్రతిఒక్కరూ తమ ఇంటి పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని కలుపు మొక్కలు తీసివేయాలని తెలిపారు. అనంతరం స్ప్రేయింగ్ , స్థానిక ప్రాథమిక పాఠశాలకు రంగులు వేశారు. ఈ కార్యక్రమంలో అధ్యాపక సిబ్బంది, విద్యార్థులు, గ్రామస్థులు పాల్గొన్నారు.

## టీడీపీలో చేరిన పది కుటుంబాలు



సింగరాయకొండ, మేజర్‌న్యూస్: పట్టణానికి చెందిన పది మంది ముస్లిం కుటుంబీకులు ఆదివారం తెలుగుదేశం పార్టీ తీర్థం పుచ్చుకున్నారు. కొండేపి నియోజకవర్గ శాసనసభ్యులు డోల బాల వీరాంజనేయ స్వామి ఆధ్వర్యంలో సింగరాయకొండకు చెందిన ఎస్.కె.ఖాజా హుస్సేన్, ఎస్కె మస్తాన్, ఎస్కె ఖాదర్ బాషా, ఎస్కే బాజీ, ఎస్కే ఆబిద్, వీరికి చెందిన పది కుటుంబ సభ్యులు నాయుడుపాలెంలో ఎమ్మెల్యే స్వామి సమక్షంలోతెలుగుదేశం పార్టీలో చేరారు. ఎమ్మెల్యే వారికి పార్టీ కండువా వేసి పార్టీలోకి ఆహ్వానించారు. వీరి వెంట కలికివాయి తెలుగుదేశం పార్టీ నాయకులు గాంధీ చౌదరి పాల్గొన్నారు.

## అంబేద్కర్ స్మృతి కార్యక్రమం విజయవంతం చేయండి

కందుకూరు,మేజర్‌న్యూస్: డాక్టర్ బాబా సాహెబ్ అంబేద్కర్ 125 అడుగుల విగ్రహం ఆవిష్కరణ సందర్భంగా రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన అంబేద్కర్ స్మృతి కార్యక్రమాలను విజయవంతం



చేయాలని దళిత బహుజన అంబేద్కర్ బుద్ధిష్ట్ సాహిత్య సాంస్కృతిక సంస్థలు పిలుపునిచ్చాయి. ఆదివారం కందుకూరు బుద్ధ అంబేద్కర్ విజ్ఞాన కేంద్రం వద్ద జరిగిన సమావేశంలో పాల్గొన్న నాయకులు మాట్లాడుతూ రాష్ట్రంలో జరుగుతున్న సామాజిక న్యాయ స్థాపనకు అంబేద్కర్ ఆలోచనతో, ఆశయాలతో ముందుకు పోతుందని ఈసందర్భంగా అంబేద్కర్ స్ఫూర్తిని నలువైపులా చాటేందుకు జరుగుతున్న కార్యక్రమాల్లో అంబేద్కరిస్ట్ లు, బుద్ధిష్ట్ లు, దళిత బహుజన మేధావులు ప్రజలు ప్రజా స్వామిక వాదులు సాహిత్య సాంస్కృతిక కళాకారులు రచయితలు కవులు అందరూ పాల్గొన్నీ విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ఈనెల 8వ తారీఖున అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పిస్తూ రాజ్యాంగ పీఠిక ప్రతిజ్ఞ చేయడం ద్వారా ఈ కార్యక్రమానికి శ్రీకారం చుట్టనున్నారు ఈకార్యక్రమం పట్టణంలోని అంబేద్కర్ విగ్రహం కూడలి వద్ద జరుగుతుంది అలాగే శ్రీ నగర్ కాలనీ,దూబగుంట పరిధిలో ఉన్న అంబేద్కర్ విగ్రహాల వద్ద జరుగుతుంది.9వ తేదీన సబ్ కలెక్టర్ కార్యాలయం వద్ద,10వ తారీఖున జరిగే రక్త దానం శిబిరం, 12వ తారీఖున ఐక్యతా సమతా భావం ప్రతిబింబించే విధంగా మానవహారం నిర్వహించనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమాలలో ముప్పవరపు కిషోర్, న్యాయవాదులు పోకూరి కోటయ్య, పండిత్ సంపత్ కుమార్,ధమ్మ చక్ర ఫౌండేషన్ అధ్యక్షుడు ఉపాసకులు గాండ్లహరిప్రసాద్ ఎ.ఎ.డి మాజీ అధ్యక్షుడు గేరాచిరంజీవి, తదితరులు పాల్గొన్నారు.

## 13న బద్దిపూడి జయరావు పుస్తకావిష్కరణ

కందుకూరు, మేజర్‌న్యూస్: ఈనెల 13వ తేదీన డాక్టర్ బద్దిపూడి జయరావు రచించిన వర్ణయుగం,ధమనకాండ పుస్తకాల ఆవిష్కరణ సభను జయప్రదం చేయాలని డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ బొమ్మ సెంటర్ నందు కరపత్రాలను ఆవిష్కరించడం జరిగింది. ఈ సభకు ముఖ్య అతిథులుగా రామన్ మెగసేసే అవార్డు గ్రహీత బెజవాడ విల్సన్ ,సుప్రసిద్ధ సినీ దర్శకులు ప్రేమ్ రాజ్ పాల్గొననున్నారు. ఈ కార్యక్రమం 13 శనివారం సాయంత్రం 4 గంటలకు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల (బాలుర) కందుకూరు నందు జరుగును. కనుక కవులు, కళాకారులు, మేధావులు, ప్రజలు అత్యధికంగా పాల్గొని సభను విజయ



వంతం చేయాలని కోరడమైనది. ఈ ఆవిష్కరణ కార్యక్రమంలో బిటిఏ రాష్ట్ర అధ్యక్షులు కె.మోహన్ రావు, ఎంఇఎఫ్‌డివిజన్ అధ్యక్షులు జడ రాములు మాదిగ, ఎంఆర్‌పిఎస్ జాతీయ ఉపాధ్యక్షులు జలదంకి నరశింగరావు మాదిగ, బ్రహ్మయ్య,మున్నంగి రమేష్,మోహన్ రావు మాలకొండయ్య,చదలవాడ కోటేశ్వరరావు,ఎండ్లూరి పోతులూరి, శిరోమణి, క్రిస్టఫర్ ,రవి, చిన్న తదితరులు పాల్గొన్నారు.

## గవర్నర్ చేతుల మీదుగా బంగారుపతకం అందుకున్న మృదుల

కందుకూరు,మేజర్‌న్యూస్: అనంతపురం జవహర్ లాల్ నెహ్రూ సాంకేతిక విశ్వవిద్యాలయం నిర్వహించిన 13వ స్నాతకోత్సవం లోకందుకూరుకు చెందిన యర్రా ముసలయ్య కుమార్తె మృదుల అపార ప్రతిభ కనపరిచి ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ విభాగంలో శ్రీ వెంకటేశ్వర కాలేజీస్ ఆఫ్ ఇంజనీరింగ్ తరపున యూనివర్సిటి స్థాయిలో మొదటి ర్యాంక్ సాధిం చారు. ఆమెకు ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర గవర్నర్, విశ్వవిద్యాలయ కులపతి ఎస్ అబ్దుల్ నజీర్ చేతుల మీదగా గోల్డ్ మెడల్, ప్రశంసాపత్రం ,పట్టాఅందుకున్నారు. ఈ సంద ర్భంగా సామాన్య కుటుంబంలో జన్మించి అపార



ప్రతిభ కనబరిచి కందుకూరు ప్రజలకు కొంత ఆదర్శప్రాయంగా నిలబడిన మృదులను కుటుంబ సభ్యులు మరియు విద్యావంతులు అభినందించారు.

# అద్దంకి సీమలోని ప్రతి రేణువు శివమయం

### సినీ నటులు తనికెళ్ల భరణికి పుట్టంరాజు బుల్లయ్య రామలక్ష్మమ్మ జీవిత సాఫల్య పురస్కారం అందజేత

అద్దంకి, మేజర్ న్యూస్ : ఎర్రన నడిచిన అద్దంకి సీమలోని ప్రతి రేణువు శివమయమని సినీ నటులు తనికెళ్ల భరణి అన్నారు. పట్టణంలోని రామ్ నగర్ లో గల కామేపల్లి కళ్యాణ మండపం నందు ఆదివారం ఉదయం పుట్టమరాజు బుల్లయ్య రామలక్ష్మమ్మ జీవిత సాఫల్య పురస్కారం అందజేసే కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ





సందర్భంగా జరిగిన సభకు కవి డివిఎం సత్యనారాయణ అధ్యక్షత వహించారు.తనికెళ్ల భరణి సాహిత్యాన్ని ఆర్.వి రాఘవరావు విశ్లేషించారు. ఆయన నటించిన చలనచిత్రాలలో నటనా వైదుష్యాన్ని, ఆయా పాత్రల్లో పండించిన హాస్యాన్ని విలనిజాన్ని సోదాహరణల ద్వారా సినీ విశ్లేషకులు వారణాసి రఘురామ శర్మ సభకు వివరించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథి సన్మాన గ్రహీత అయిన తనికెళ్ల భరణి మాట్లాడుతూ కళలకు కణాచి లాంటి అద్దంకి సీమ ఎంతో విశిష్టమైనది అన్నారు. మహాభారతంలోని అరణ్య శేష పర్వాన్ని సమర్థవంతంగా పూర్తి చేసిన ఎర్ర ప్రగడ తరువోజ తొలి తెలుగు పద్య శాసనం పుట్టిన గడ్డగా అద్దంకి ప్రతిష్టను కీర్తించారు. కార్యక్రమానికి హాజరైన అద్దంకి ప్రజలందరూ కుటుంబ సభ్యులు మాదిరిగా క్రమశిక్షణగా ఉండటం ఆనందాన్ని కలిగించిందన్నారు. ఎన్నో సభలు సమావేశాల్లో పాల్గొన్నప్పటికీ అద్దంకి సభలో కలిగిన అనుభూతి మరువలేమని తెలిపారు. ప్రతి మనిషి జీవితం ఓ కథగానే ఉంటుందనే ఉద్దేశంతో కథా రచనలు చేస్తున్నామన్నారు. ఇప్పటివరకు ఎనిమిది వందలకు పైగా సినిమాల్లో నటించగా, 52 సినిమాలు కు రచనలు చేసినట్లు వివరించారు. తెలుగు భాష ఓనమాలు దిద్దుకున్న నేలపై పురస్కారం అందుకోవడం అదృష్టంగా భావిస్తున్నానన్నారు. అనంతరం ట్రస్ట్ అధ్యక్షులు పుట్టం రాజు శ్రీరామచంద్రమూర్తి శైలజ దంపతులు తో పాటు కుటుంబ సభ్యులు పుట్టం రాజు చక్రధర్ తాండవ కృష్ణ నంబూరి హనుమంతరావు బాల భార్గవి లు కలసి పురస్కార గ్రహీత తనికెళ్ల భరణి ని పురస్కార ద్రవ్యం 20వేలు, పట్టు వస్త్రాలతో ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో వీరవల్లి సుబ్బారావు (రుద్రయ్య), చండూరు మురళి సుధాకర్, పోలిరెడ్డి, చప్పిడి వీరయ్య, మల్లాది శ్రీనివాసరావు, జమ్మలమడక హనుమంతరావు, వెంకటేశ్వర్లు, ప్రసాద్ రావు, విశ్వమోహన్, కొండ కావూరి కుమార్, శ్రీనివాసరావు, కామేశ్వర శర్మ, లేవి ప్రసాద్, సంధి రెడ్డి శ్రీనివాసరావు, తదితరులున్నారు.

## ముగ్గుల పోటీల విజేతలకు బహుమతుల ప్రదానం

మార్కాపురం, మేజర్‌న్యూస్: మహిళా మోర్చా పట్టణ అధ్యక్షురాలు వాసుప్రియ ఆధ్వర్యంలో నిర్వహించారు. పట్టణంలో భారతీయ జనతా పార్టీ మహిళా మోర్చా పట్టణ అధ్యక్షురాలు వాసవి ప్రియ ఆధ్వర్యంలో మార్కాపురం వడ్డే బజారులో మహిళలకు ముగ్గుల పోటీలు, మ్యూజికల్ చైర్స్ పోటీలు నిర్వహించడం జరిగినది. పోటీ లలో గెలుపొందిన వారికి మార్కాపురం భారతీయ జనతా పార్టీ అసెంబ్లీ ఇన్చార్జ్ పివి కృష్ణారావు బహుమతులు అందజే



యడం జరిగినది. ముగ్గుల పోటీలలో మొదటి బహుమతి మిక్సీ విజయలక్ష్మి, ద్వితీయ బహుమతి రితిక పట్టుచీర గెలుపొందారు. ఈ సంక్రాంతి సంబరాలలో అధిక సంఖ్యలో మహిళలు పాల్గొని జయప్రదం చేశారు. ఈ కార్యక్రమంలో కిసాన్ మోర్చా జిల్లా అధ్యక్షుడు బొంతల కృష్ణ, కంభం వెంకటరమణ, గండారపు నాగరాజు, డిఎం బాషా, సానికొమ్ము వెంకటేశ్వర్ రెడ్డి, ఎం.నాసరయ్య, ఎస్‌కె బాషా, నాగేశ్వరరావు, తోరటి సురేష్ తదితరులు పాల్గొన్నారు.

## నరసరాజుపాలెం గ్రామంలో వికసిత్ భారత్ సంకల్పయాత్ర కార్యక్రమం

మరిపూడి, మేజర్ న్యూస్ : మండలంలోని నరసరాజుపాలెం,అయ్యప్ప రాజుపాలెం గ్రామపంచాయతీ పరిధిలో వికసిత్ భారత్ సంకల్ప యాత్ర గ్రామ సభ కార్యక్రమం ఆదివారం నిర్వహించారు. ఆ గ్రామసభలకు



సర్పంచ్ లు వై రాణి ,వైకల్పాలు అధ్యక్షుత వ హించారు. ఈ సందర్భంగా వారు కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న పలు సంక్షేమ పథకాల గురించి అవగాహన కల్పించారు. అనంతరం క్లాప్ మిత్రాలకు సన్మానం చేశారు. ఈ కార్యక్రమంలో బిజెపి అధికార ప్రతినిధి తన్నీరు శ్రీనివాసరావు ,కాకర్ల వైద్యాధికారి తేజ, మండల పరిషత్ సీనియర్ అసిస్టెంట్ సయ్యద్ సుకుర్, పంచాయతీ సెక్రెటరీ శ్రీను, సుధీర్, హౌసింగ్ సిబ్బంది, వెలుగు సిబ్బంది, ఆశా వర్కర్స్ ,ఏఎన్ఎంలు, తదితరులు పాల్గొన్నారు.

## ఐదుగురు జూదరులు అరెస్టు

చీమకుర్తి, మేజర్‌న్యూస్ః చీమకుర్తి మండలంలోని మర్రిచెట్లపాలెం శివారుల్లో పేకాట ఆడుతున్నారన్న సమాచారంతో దాడులు నిర్వహించి 5 మంది జూదరులను అరెస్టు చేసి వారి వద్ద నుండి రూ. 14.450 స్వాధీనం చేసుకోవటం జరిగిందని, వీరిని సోమవారం కోర్టుకు హాజరుపరస్తున్నట్లు ఎస్.ఐ.జి.రామిరెడ్డి తెలిపారు.

## నూతన సీఐ రామ్‌నాయక్‌కు ఘన సన్మానం

### - పుష్పగుచ్ఛం అందజేసి శాలువాలతో సత్కరించిన పువ్వాడి, బొల్లా,యారవ

పామూరు, మేజర్‌న్యూస్: పామూరు సీఐగా బాధ్యతలు చేపట్టిన రామ్ నాయక్‌ను ఆదివారం టిడిపి నేతలు మర్యాదపూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలిపారు. టిడిపి మండల అధ్యక్షులు పువ్వాడి వెంకటేశ్వర్లు,



లక్ష్మి నరసాపురం ఎంపీటీసీ సభ్యులు బొల్లా నరసింహారావు, టిడిపి యువ మండల నాయకులు యారవ శ్రీనివాసులు టిడిపి కార్యకర్తలతో కలిసి బదిలీపై వచ్చిన సీఐ కు పుష్ప గుచ్చం అందజేసి శాలువాలతో ఘనంగా







సత్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ శాంతి భద్రతల విషయంలో ఎలాంటి నిర్లక్ష్యం వహించవద్దని సూచించారు. సీఐను కలిసిన వారిలో టిడిపి నేతలు సయ్యద్ అమీర్ బాబు, యిర్రి కోటిరెడ్డి, షేక్ గౌస్ బాషా, గుంటుపల్లి శ్రీనివాసులు, పువ్వాడి వెంకటేశ్వర్లు (బెంగుళూరు)మన్నం రమణయ్య, పందిటి హరీష్, గుత్తి మహేష్, ఉప్పలపాటి హరిబాబు, దేవరపు మాల్యాద్రి, పాలపర్తి వెంకటేశ్వర్లు, హజరత్, ఖాజా రసూల్ తదితరులు కలిశారు.

## గరికపాటి వెంకట్‌ని కలిసిన రామక్రిష్ణ

తాళ్లూరు, మేజర్‌న్యూస్: దర్శి నియోజకవర్గం జనసేన పార్టీ నాయకులు గరికపాటి వెంకట్‌ని దోశ కాయలపాడు గ్రామానికీ చెందిన టిడిపి యువ నాయకులు గంటా రామక్రిష్ణ తదితరులు



కలసి బోకే అందజేసి నూతన సంవత్సర, సంక్రాంతి శుభాకాంక్షలు తెలిపారు.



## దేశభక్తిని పెంచే పోటీల బ్రోచర్‌ను ఆవిష్కరించిన మాజీ మంత్రి శిద్ధా రాఘవరావు

ఒంగోలు, మేజర్‌న్యూస్: లలిత కళల ద్వారా సమాజ హితం కోసం కృషి చేస్తున్న అఖిల భారత సంస్థ సంస్కార భారతీయ అని ఒంగోలు శాఖ అధ్యక్షులు పత్తి రంగమన్నార్ అన్నారు. ఈ నెల 22న అయోధ్యలో రామ మందిరం ప్రారంభోత్సం, ఈనెల 26న గణతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకుని విద్యార్థులలో దేశభక్తి, దైవభక్తిని పెంపొందించే లక్ష్యంతో ఈనెల 21వ తేదీ ఆదివారం అంజయ్య రోడ్డులోని ఏకేవీకే జూనియర్ కాలేజీ ఆవరణలో చిత్రలేఖనం పోటీలు, దేశభక్తి గీతాలు బృందగాన పోటీలు, కవితల రచన పోటీలు, శ్రీరాముని వేషధారణ పోటీలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. పోటీలకు సంబంధించిన బ్రోచర్‌ను మాజీ మంత్రి శిద్ధా రాఘవరావు వారి కార్యాలయంలో ఆవిష్కరించారు. సంస్కార భారతి ఆధ్వర్యంలో వారిని సత్కరించారు. ఈ కార్యక్రమంలో ప్రకాశంజిల్లా రచయితల సంఘం అధ్యక్షులు పొన్నూరు వేంకట శ్రీనివాసులు, కోటి మాల్స్ అధినేత కోటి సూర్యనారాయణ, సంస్కార భారతి సంరక్షకులు చదివాది హనుమంతరావు, సృష్టి ఆర్ట్స్ అకాడమీ నిర్వాహకులు తిమ్మిరి రవీంద్ర, ఎయిమ్స్ క్లబ్ జాతీయ అధ్యక్షులు రాధా రమణ గుప్త జంధ్యం, ఆంజనేయ ప్రసాద్, షణ్ముఖ సాయి తదితరులు పాల్గొన్నారు. పోటీలకు సంబంధించి పూర్తి వివరాల కోసం పత్తి శ్రీనివాసులు (9492123822) పప్పుల హరిప్రియ (7382707546)ను సంప్రదించవలసిందిగా కోరారు.

## మున్సిపల్ కార్మికులకు ఇచ్చిన హామీలను వెంటనే అమలు చేయాలి

అద్దంకి, మేజర్ న్యూస్ : మున్సిపల్ కార్మికులకు ముఖ్య మంత్రి జగన్ మోహన్ రెడ్డి ఇచ్చిన హామీలను వెంటనే అమలు చేయాలని ఎమ్మెల్యే గొట్టిపాటి రవికుమార్ అన్నారు. గత 13 రోజులుగా అద్దంకి మున్సిపల్ కార్యాలయం వద్ద కార్మికులు చేపట్టిన సమ్మెకు ఆదివారం ఎమ్మెల్యే గొట్టిపాటి రవికుమార్ సంఘీభావం తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 2019 ఎన్నికలకు ముందు అసెంబ్లీలో మరియు జగన్ తన పాదయాత్రలో ఇచ్చిన హామీలను అధికారంలోకి వచ్చాక అందర్నీ మోసం



చేశారని విమర్శించారు. డిమాండ్ల పరిష్కారం కోసం రోడ్డెక్కి నిరసన తెలిపాల్సిన దుస్థితి ఏర్పడిందన్నారు. కార్మికుల సమస్యల పరిష్కారం కోసం చేస్తున్న సమ్మెకు తెలుగుదేశం పార్టీ సంపూర్ణ మద్దతు ఇస్తుందన్నారు. సమాన పనికి సమాన వేతనం ఇవ్వాలని



సుప్రీంకోర్టు ఇచ్చిన ఆదేశాలు పాటించమని కార్మికుల న్యాయసమ్మతమైన డిమాండ్లను వెంటనే పరిష్కరించాలని ఎమ్మెల్యే పేర్కొన్నారు. కార్మికుల సమస్యల పరిష్కరించాలని ఎన్నిసార్లు ప్రభుత్వానికి విన్నవించుకున్న వారి కోరికలను పరిష్కరించడంలో రాష్ట్ర ప్రభుత్వం పూర్తిగా విఫలమైందన్నారు. గతంలో ప్రతిపక్ష నేతగా ఉన్న జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన ఆరు నెలల్లోనే కాంట్రాక్ట్, అవుట్ సోర్సింగ్ కార్మికులందరినీ రెగ్యులర్ చేస్తామని సమాన పనికి సమాన వేతనం చెల్లిస్తామని చెప్పిన మాటలు ఇప్పుడు ఏమయ్యాయని సూటిగా ప్రశ్నించారు. 10 -15 సంవత్సరాలుగా నైపుణ్యంతో కూడిన పనులు నిర్వహిస్తున్న ఇంజనీరింగ్ కార్మికులకు టెక్నికల్ వేతనాలు చెల్లించకుండా ప్రభుత్వం మోసం చేస్తుందన్నారు. మున్సిపల్ కార్మికులకు ఆదాయ పరిమితితో సంబంధం లేకుండా సంక్షేమ పథకాలను అమలు చేస్తామని హామీ ఇచ్చినప్పటికీ అమలు నోచుకోకపోవడం జగన్ రెడ్డి ప్రభుత్వ పనితీరుకు నిదర్శనం అన్నారు. పట్టణాల విస్తీర్ణం, జనాభా పెరుగుదల దృష్ట్యా కార్మికుల సంఖ్యను పెంచాలని, కరోనా సమయంలో తీసుకున్న అదనపు సిబ్బందికి ఉద్యోగ భద్రత లేదని, సిపిఎస్ పెన్షన్ విధానాన్ని రద్దుచేసి ఓపీఎస్ ను అమలు చేయాలన్నారు. ఇప్పటికైనా పారిశుధ్య కార్మికులు చేపట్టిన సమ్మెతో రాష్ట్ర ప్రభుత్వానికి కనువిప్పు కలిగి వారి న్యాయమైన సమస్యలను పరిష్కరించే దిశగా చర్యలు చేపట్టాలని రాష్ట్ర ప్రభుత్వానికి ఎమ్మెల్యే గొట్టిపాటి రవికుమార్ హితవు పలికారు.

### వైసిపిని వీడిన 30 కుటుంబాలు

## ముత్తుముల సమక్షంలో టిడిపి తీర్థం



గిద్దలూరు, మేజర్‌న్యూస్: పట్టణంలోని తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో టీడీపీ ఇంచార్జ్ ముత్తుముల అశోక్ రెడ్డి సమక్షంలో బేస్తవారిపేట పట్టణానికి చెందిన వైసీపీ నాయకులు, నూర్భాషా సంఘం రాష్ట్ర కార్యదర్శి దూదేకుల ఆదాం పట్టణానికి చెందిన 25 కుటుంబాలతో సహా వైసీపీని వీడి తెలుగుదేశం పార్టీలో చేరారు. ఈ సందర్భంగా వారికీ టీడీపీ కండువా కప్పి పార్టీలోకి సాదరంగా ఆహ్వానించారు. గత ఎన్నికల్లో అబద్ధపు హామీలను నమ్మి మోసపోయామని రాబోయే ఎన్నికల్లో సమిష్టిగా కష్టపడి అశోక్ రెడ్డి గెలుపు కోసం కృషి చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో వైసీపీని వీడి తెలుగుదేశం పార్టీలో చేరిన మాజీ సర్పంచ్ దూదేకుల మాబు, దూదేకుల బారాహిమాం, బనగానపల్లె బాబు సాహెబ్, సిద్ధయ్య, పెద్ద ఖాదర్, బొంతపల్లి ఖాదర్, కాశయ్య, పెద్ద ఖాసీమయ్య, చిన్న ఆదాము, టైలర్ ఖాదర్, అగ్రిగోల్డ్ ఖాసీంవలి, హుస్సేన్, టైలర్ వలి, సిద్దయ్య, చిన్న బారా







హిమామ్, చిన్న జమాలయ్య, సిద్దయ్య, రహమతుల్లా, మదార్, ఖాసీం వలి, మాబుసుభాని, చిన్న ఖాదర్, రసూల్, చిన్న సిద్దయ్య, ఖాసీంపీరా, ఖాసీం మరియు టీడీపీ మండల అధ్యక్షులు సొరెడ్డి మోహన్ రెడ్డి, ప్రధాన కార్యదర్శి గుంటక నరసింహా, దూదేకుల సైదులు, ముప్పూరి రాము, బీసు అరుణ్ కుమార్, బోయిళ్ల రోషన్ బాబు, ఆవుల శ్రీనివాసరెడ్డి, సందు రమేష్ పాల్గొన్నారు.

### నేకునాంబాద్ మాజీ సర్పంచ్ ఆధ్వర్యంలో 40 కుటుంబాలు టీడీపీలో చేరిక...

పట్టణంలోని తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో టీడీపీ ఇంచార్జ్ ముత్తుముల అశోక్ రెడ్డి గారి సమక్షంలో బెస్తవారిపేట మండలం, నేకునాంబాద్ పంచాయతీకి చెందిన మాజీ సర్పంచ్ యామా సుహాసిని ఆధ్వర్యంలో పంచాయతీకి చెందిన 40 కుటుంబాలు వైసీపీని వీడి తెలుగుదేశం పార్టీలో చేరారు. ఈ సందర్భంగా అశోక్ రెడ్డి వారికీ టీడీపీ కండువా కప్పి సాదరంగా పార్టీలోకి ఆహ్వానించారు. రాబోయే ఎన్నికల్లో తెలుగుదేశం గెలుపు కోసం కృషి చేయాలని పిలుపునిచ్చారు.

ఈ కార్యక్రమంలో వైసిపిని వీడి టీడీపీలో చేరిన దూదేకుల కాశయ్య, బత్తుల మహాలక్ష్మమ్మ, కొల్లపూరి సాలమ్మ, కొల్లాపూరి నాగరాజు, దేవరపల్లి నాగేంద్ర, కటికల రంగయ్య, దేవరపల్లి చలమయ్య, షేక్ షఫీ, సయ్యద్ షఫీ, సయ్యద్ మహబూబ్ వలి, ఆర్లగడ్డ రాంబాబు, బత్తుల శంకరయ్య, గొట్లవీటి బాల గురువయ్య, రామాంజనేయులు, బత్తుల కాశయ్య, వల్లెపు పుల్లయ్య, ఉదయగిరి నరసింహులు, తాడవ ప్రసాద్, కొల్లపూరి శివసాగర్, ఆర్లగడ్డ జక్కరయ్య, దూదేకుల దస్తగిరి, కటికల కిరణ్, గొట్టం ప్రభాకర్, వల్లెపు రాజు, ఓర్సు ఖాసిరావు, సంద్రపాటి నాగయ్య, గంటెపోగు కుమార్, బత్తుల వెంకట నారాయణ, వెంకట రమణ, నందిపాటి లింగయ్య, ఉదయగిరి పెద్ద నరసింహులు, దేరంగుల తిరుపతయ్య, వల్లెపు వెంకట రమణ నీసు మురళీ, బత్తుల శంకరయ్య, మరియు టీడీపీ నాయకులు దూదేకుల దస్తగిరి, మారబత్తిని రంగయ్య, వెంకటేశ్వర్లు, దూదేకుల ఖాసీం, షేక్ రసూల్, యామా దేవ వరప్రసాద్, మండల అధ్యక్షులు సొరెడ్డి మోహన్ రెడ్డి, ప్రధాన కార్యదర్శి గుంటక నరసింహ, మండల నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## ఉద్యోగ ఉపాధ్యాయ పోరాటాలకు అండగా తెదేపా

### ఎస్‌ఏఏపి నూతన సంవత్సర క్యాలెండర్ ఆవిష్కరించిన ఎమ్మెల్యే గొట్టిపాటి

అద్దంకి, మేజర్ న్యూస్: ఉద్యోగ ఉపాధ్యాయుల పోరాటాలకు తెలుగుదేశం పార్టీ అండగా ఉంటుందని ఎమ్మెల్యే గొట్టిపాటి రవికుమార్ అన్నారు. చిలకలూరిపేట లోని ఆయన స్వగృహం నందు స్కూల్ అసిస్టెంట్ అసోసియేషన్ ఆంధ్ర ప్రదేశ్ 2024 నూతన సంవత్సర క్యాలెండర్ ను ఆయన ఆదివారం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా పలువురు ఉపాధ్యాయ సంఘం నేతలు వారి సమస్యలను ఎమ్మెల్యే దృష్టికి తీసుకువెళ్లారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ పాఠశాలల్లో ఉపాధ్యాయులకు పోలీసులు కాపలా పెట్టి ఉపాధ్యాయుల ఆత్మగౌరవాన్ని జగన్ దెబ్బతీశారని, ఉద్యోగులు ఉపాధ్యాయులకు సకాలంలో జీతాలు అందించలేని దివాలాకోరు వైసిపి ప్రభుత్వమని దుయ్యబడ్డారు. తెలుగుదేశం పార్టీ అధికారంలోకి రాగానే ఉద్యోగ ఉపాధ్యాయుల న్యాయమైన డిమాండ్లన్నీ పరిష్కరిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చింతల సుబ్బారావు, జిల్లా అధ్యక్షులు పిచ్చయ్య, గౌరవాధ్యక్షులు మాధవ రావు, మహిళా అధ్యక్షురాలు రామతులసమ్మ,



కోశాధికారి నాగిరెడ్డి, రాష్ట్ర కార్యదర్శి శ్రీ హరినాథ్, శ్రీనివాస్ రావు, నాగేశ్వరరావు, కోటేశ్వరరావు, ముకుందరావు, గంగాధర్, కోయి శ్రీనివాసరావు, బాచిన రామానాయుడు, చిరంజీవి, సుబ్రహ్మణ్యం, సాంబశివరావు, తిరుమలరావు, నాగేశ్వరరావు, పద్మజ, శివ లీల, యాకోబు, వెంకటనారాయణ, శ్రీ రామకృష్ణ, రవి, తదితరులు పాల్గొన్నారు.

## అంగన్వాడీలకు అండగా జనసేన

### - సమ్మెకు మద్దతు తెలిపిన ఇమ్మడి కాశీనాథ్

మార్కాపురం, మేజర్‌న్యూస్: గత 26 రోజుల నుండి అంగన్వాడీ కార్యకర్తలు వారి డిమాండ్లను తీర్చాలని నిరసన వ్యక్తం చేస్తూ చేపట్టిన ధర్నాకి జనసేన పార్టీ మార్కాపురం నియోజకవర్గ ఇంఛార్జ్ ఇమ్మడి కాశీనాథ్ మద్దతు తెలియచేశారు. అనంతరం స్థానిక కోర్టు సెంటర్ నందు అంగన్వాడీ కార్యకర్తలకు ప్రభుత్వం జారీ చేసిన ఎస్మా జివోని కాల్చి వారి నిరసనను వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఇమ్మడి కాశీనాథ్ మాట్లాడుతూ తక్షణమే వైసీపీ ప్రభుత్వం అంగన్వాడీ కార్యకర్తల డిమాండ్లను





నెరవేర్చాలని, ప్రభుత్వానికి, ప్రజలకు అనుసంధానంగా ఉండే అంగన్వాడీ కార్యకర్తలపై ఎస్మా చట్టం పెట్టడం అలాగే వారికి సహకరించిన వారిని ఇబ్బంది పెడతామని బెదిరించడం చాలా బాధాకరమైన విషయమని, అలాగే అంగన్వాడీ కార్యకర్తలకు జనసేన పార్టీ తరుపున అండగా ఉంటామని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి శిరిగిరి శ్రీనివాసులు, సిపిఐ పార్టీ నాయకులు అందే నాసరయ్య, ఖాసిం, సీపీఐ పార్టీ నాయకులు డి.కె.ఎం రఫీ, జిల్లా ప్రోగ్రామ్ కమిటీ కో-ఆర్డినేటర్ వీరిశెట్టి శ్రీనివాసులు, గుంటు మోషే, మార్కాపురం పట్టణ నాయకులు బొందిలి కాశీరామ్ సింగ్, పిన్నెబోయిన శ్రీనివాసులు, దురుబేసుల శ్రీనివాసులు, శివ సింగ్, జనసేన కార్యకర్తలు పాల్గొన్నారు.

## నేడు ఎమ్మెల్యే గొట్టిపాటి పర్యటన వివరాలు

అద్దంకి, మేజర్ న్యూస్: స్థానిక శాసనసభ్యులు గొట్టిపాటి రవికుమార్ సోమవారం అద్దంకి మరియు సంతమాగులూరు మండలంలో పర్యటించనున్నట్లు తెలుగుదేశం పార్టీ కార్యాలయ ప్రతినిధి తెలియజేశారు. సోమవారం ఉదయం 10:30 కు అద్దంకి పట్టణంలోని మూడవ వార్డు, 10:45 కు 9వ వార్డు, 11 గంటలకు 11 వ వార్డు, అనంతరం 19 వార్డులలో పర్యటించనున్నారు. అదేవిధంగా సంతమాగులూరు మండలంలో 12 గంటలకు సజ్జా పురం, 12:30 కు కామేపల్లి, మధ్యాహ్నం ఒంటిగంటకు వెల్లలచెరువు గ్రామాలలో పర్యటించనున్నట్లు కార్యాలయ ప్రతినిధి ఒక ప్రకటన ద్వారా తెలియజేశారు.

## చెకుముకి పోటీలో మహ్మదాపురం విద్యార్థులు గెలుపు

హనుమంతునిపాడు, మేజర్‌న్యూస్: మండల పరిధిలోని మహ్మదాపురం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల నుండి ఒంగోలులో జరిగిన జిల్లా స్థాయి చెకుముకి టాలెంట్ టెస్ట్ నందు మహ్మదాపురం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థులు నవలం బ్లెస్సి ముక్కు చరితా రెడ్డి కోతుల రోహిత్ ప్రథమ స్థానం కైవసం చేసుకున్నారు. వారిని పాఠశాల ప్రధానో పాధ్యాయులు వై.శ్రీని వాస రావు, ఉపాధ్యాయులు, సిబ్బంది అభినందించారు. ఫిబ్రవరి 10, 11 తేదీల్లో చిలకలూరిపేటలో జరుగు రాష్ట్రస్థాయి పోటీల్లో ప్రకాశం జిల్లా తరపున పాల్గొంటారన్నారు.



## 10వ తరగతి మోడల్ పరీక్ష విజయవంతం
### – పాల్గొన్న 220 మంది విద్యార్థులు

చీమకుర్తి, మేజర్‌న్యూస్ః జిల్లా వ్యాప్తంగా ఎస్.ఎఫ్.ఐ.ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న 10వ తరగతి మోడల్ పరీక్ష (ప్రజ్ఞవికాశం)లో భాగంగా చీమకుర్తిలో మొత్తం రెండు కేంద్రాలల్లో పరీక్షలను నిర్వహించగా 220 మంది విద్యార్థులు



పాల్గొన్నారు. ఈ పరీక్షలకు ఇన్విజలేటర్లుగా యుటిఎఫ్ నుండి ఉపాధ్యాయులు షేక్ అక్బర్, పర్వతం వెంకటేశ్వర్లు, షేక్ కరిముల్లా, నల్లూరి వెంకటేశ్వర్లు, బి.బ్రహ్మయ్యలు వ్యవహరించారు. ఎస్.ఎఫ్.ఐ.జిల్లా ఉపాధ్యక్షులు జి.దేవరాజు మాట్లాడుతూ విద్యార్థులు ఇలాంటి మోడల్ పరీక్షలల్లో పాల్గొనటం వల్ల పబ్లిక్ పరీక్షలల్లో భయం ఉండదన్నారు. ఇలాంటి మోడల్ పరీక్షలు విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్.ఎఫ్.ఐ.మండల కార్యదర్శి వాసుబాబు, మండల నాయకులు బ్రహ్మయ్య, జగదీశ్, రామాంజి, కిషోర్ తదితరులు పాల్గొన్నారు.

## మన ఉనికిని మనం కాపాడుకుందాం

చీరాల, మేజర్ న్యూస్: మన ఉనికిని మనం కాపాడుకుందామని అఖిల భారత పద్మ శాలీయ సంఘం ఉపాధ్యక్షుడు మద్ది నరసింహులు పిలుపునిచ్చారు. స్థానిక పద్మ శాలీయ సేవా సంఘం కళ్యాణ మండపంలో ఆదివారం ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర పద్మ శాలీయ సంఘ సమన్వయ కమిటీ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ముఖ్య అతిథిగా హాజరైన మద్ది నరసింహులు మాట్లాడుతూ మూడు నెలల నుంచి సంఘ సమన్వయ సమావేశాలు జరుగుతున్నాయని గుర్తు చేశారు.



ఫిబ్రవరి 11వ తేదిన విజయవాడలో రాష్ట్ర స్థాయి సమావేశాలు జరుగుతాయని అందరూ హాజరుకావాలని ఆహ్వానించారు. రాష్ట్ర రాజకీయాలలో మన ఉనికిని చాటాలని రాష్ట్రంలో అత్యధిక ఓటర్లు ఉన్న విశాఖపట్నం తూర్పు నియోజకవర్గం, చీరాల నియోజకవర్గంలో పద్మ శాలీయులు అధికంగా ఉన్నారని, ఆయా సీట్లను పద్మ శాలీయులకు కేటాయించాలని డిమాండ్ చేశారు. అదే విధంగా ప్రగఢ కోటయ్య జయంతిని రాష్ట్ర ప్రభుత్వం అధికారికంగా ప్రకటించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో అవ్వారు ముసలయ్య, కొంకటి లక్ష్మీనారాయణ, గోలి మల్లిఖార్జునుడు, వంగర డోల రమేష్, బళ్ళ పరమేశ్వరరావు, జివి పున్నారావు, పొన్నగంటి సత్యనారాయణ, మునగపాటి వెంకటేశ్వర్లు, దామర్ల శ్రీకృష్ణ, వూట్ల వెంకటేశ్వర్లు, చైతన్య తదితరులు పాల్గొన్నారు.

# రాష్ట్ర అభివృద్ధి తెదేపా తోనే సాధ్యం



అద్దంకి, మేజర్ న్యూస్: రాష్ట్ర అభివృద్ధి తెలుగుదేశం పార్టీతోనే సాధ్యపడుతుందని ఎమ్మెల్యే గొట్టిపాటి రవికుమార్ అన్నారు. తెలుగుదేశం పార్టీ ఎంతో ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న బాబు షూరిటీ భవిష్యత్తుకు గ్యారెంటీ కార్యక్రమాన్ని కొరిశపాడు మండలం మేదరమెట్ల గ్రామంలో ఆదివారం రాత్రి జరిగింది. ఈ కార్యక్రమానికి హాజరైన ఎమ్మెల్యే గొట్టిపాటి రవికుమార్ కు స్థానిక మహిళలు, నాయకులు, కార్యకర్తలు, ఘన స్వాగతం పలికారు. అనంతరం గ్రామంలోని ఇంటి ఇంటికి పర్యటిస్తూ తెలుగుదేశం పార్టీ అధికారంలోకి వచ్చిన వెంటనే చేపట్టబోయే సంక్షేమ పథకాల గురించి వివరించారు. మినీ మేనిఫెస్టోలోని పథకాలైనటువంటి మహిళలకు ఆర్టీసీ బస్సుల్లో ఉచిత ప్రయాణం 18 నుంచి 59 ఏళ్ల మధ్య వయసు మహిళలకు నెలకు 1500, తల్లికి వందనం ద్వారా ఏడాదికి 15వేలు, యువగళం ద్వారా యువతకు ప్రతినెల 3వేలు, నిరుద్యోగ భృతి రైతులకు ఏడాదికి 20వేలు, బీసీలకు రక్షణ చట్టం వంటి పథకాల గురించి క్షుణ్ణంగా వివరించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ రాష్ట్ర అభివృద్ధి సాధ్యపడాలన్న రాష్ట్రంలోని అన్ని వర్గాల ప్రజలకు మేలు జరగాలన్న రానున్న ఎన్నికల్లో తెలుగుదేశం పార్టీ అధికారంలోకి రావాలని, చంద్రబాబు నాయుడు ముఖ్యమంత్రి కావాలన్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక నాయకులు కార్యకర్తలు అనుబంధ విభాగాల నేతలు తదితరులు పాల్గొన్నారు.

## చీమకుర్తిలో మున్సిపల్ కార్మికుల బిక్షాటన



చీమకుర్తి, మేజర్‌న్యూస్ః మున్సిపల్ కార్మికుల 13వ రోజు సమ్మెలో భాగంగా చీమకుర్తిలో బిక్షాటన చేశారు. సమ్మెకు కారణమైన పరిసి ్థతులను పట్టణ ప్రజలకు వివరిస్తూ ఉద్యమానికి నైతి కంగా, ఆర్థికంగా సహకరించాలని కోరుతున్నారు. 3 సార్లు ప్రభుత్వం చర్చలు జరిగినా కనీస వేతనాలు పెంచి సమ్మెను విరమింపచేయాలనే దృష్టితో ప్రభుత్వం చర్చలు జరపటం లేదన్నారు. పెరిగిన ధరలతో కనీస వేతనాలు లేకుండా ఎలా బ్రతకాలని యూనియన్ నాయకురాలు పాటిబండ్ల పద్మ అన్నారు. ఈ బిక్షాటన కార్యక్రమంలో యూనియన్ పట్టణ నాయకులు పాలేటి ఏడుకొండలు, బత్తుల ఏడుకొండలు, తప్పెట నరసయ్య, జ్యోతి, రాధ, ఏలిషా, పిచ్చయ్య, సామియేలు, వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

## నవతరం పార్టీ అధ్యక్షుడుగా దుర్గారావు



చీరాల రూరల్, మేజర్ న్యూస్: నియోజకవర్గ నవతరం పార్టీ అధ్యక్షుడుగా కొమరగిరి దుర్గారావు నియమితులయ్యారని అధికార ప్రతినిధులు ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. చిలక లూరిపేట కార్యాలయంలో ఆది వారం నవతరం పార్టీ జాతీయ అధ్యక్షుడు రావు సుబ్రమణ్యం చేతుల మీదుగా దుర్గారావు నియామక పత్రం అందు కున్నాడు. ఈ సందర్భంగా దుర్గారావు మాట్లాడుతూ జిల్లా అధ్యక్షుడు నలమాల తిరుపతిరావు నా నియామకం కోసం విశేష కృషి చేశారని వారికి ప్రత్యేక దన్యవాదాలు తెలుపుకుంటున్నామని అన్నారు. ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు పాల్గొన్నారు.

## విద్యార్థులకు క్షేత్ర పర్యటన ఉపయోగం



చీరాల, మేజర్‌న్యూస్: క్షేత్ర పర్యటన విద్యార్థులకు ఎంతో ఉపయోగపడుతుందని జిల్లా నేషనల్ గ్రీన్ కోర్ కో-ఆర్డినేటర్ పవని భానుచంద్ర మూర్తి గుర్తు చేశారు. వేటపాలెం మండలం పందిళ్ళపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఆదివారం విద్యార్థులకు కేస్ డీలో భాగంగా క్షేత్ర పర్యటన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా విశ్రాంత వ్యవసాయ శాస్త్రవేత్త డీవీ చెంగల్రావ్ మాట్లాడుతూ ఏపీ జీవ వైవిధ్య మండలి మొక్కల పెంపక కేంద్రం గురించి విద్యార్థులకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో శవనం చంద్రారెడ్డి, రొండా దశరథరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## భూయాజమాన్య హక్కు చట్టాన్ని వ్యతిరేఖిస్తున్నాం

చీరాల, మేజర్‌న్యూస్: ఏపీ భూ యాజమాన్య హక్కు చట్టాన్ని వ్యతిరేఖిస్తున్నామని వాకర్స్ అసోసియేషన్ ప్రతినిధులు అన్నారు. స్థానిక ఎన్ఆర్ అండ్ పీఎం హైస్కూల్ క్రీఢా ప్రాంగణంలో ఆదివారం బార్ అసోసియేషన్ ప్రతినిధులు వాకర్స్ అసోసియేషన్ ప్రతినిధులను కలుసుకున్నారు. ఈ



సందర్భంగా బార్ అసోసియేషన్ వారు వాకర్స్ అసోసియేషన్ వారిని భూ యాజమాన్య హక్కు చట్టంపై అవగాహన కార్యక్రమం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా వాకర్స్ అసోసియేషన్ ప్రతినిధులు బార్ అసోసియేషన్ వారికి సంపూర్ణ మద్దతు ప్రకటించి ర్యాలీ కూడా ఏర్పాటు చేయాలమని సూచనలు చేశారు. ఈ కార్యక్రమంలో పోలుదాసు రామకృష్ణ, చారుగుళ్ళ ప్రసాద్, గొడవర్తి సుధాకర్‌రావు, అమరా వీరాంజనేయులు, డీవీ సురేష్, మామిడాల శ్రీనివాస రావు, శీరాం రమేష్, చింతా రమేష్, కేవీ సుబ్బారావు, నాగేశ్వరరావు తదితరులున్నారు.

## స్టేప్ టు గ్రో సోషల్ పౌండేషన్ కృతజ్ఞతలు

చీరాల, మేజర్ న్యూస్: రైట్ ఆసుపత్రి యాజమాన్యానికి స్టెట్ టు గ్రో సోషల్



పౌండేషన్ కృతజ్ఞతలు తెలిపారు. రైట్ హాస్పటల్ సహకారంతో స్టెప్ టు గ్రో సోషల్ పౌండేషన్ ఆధ్వర్యంలో ఆదివారం స్థానిక వైకుంతపురం గౌడ కళ్యాణ మండపంలో ఉచిత వైద్య శిభిరం నిర్వహించారు. ఈ సందర్భంగా వైద్యులు డాక్టర్ సాంబశివరావు, డాక్టర్ నాగూర్‌బాబు, డాక్టర్ ప్రశాంత్‌లు పలు రకాల సమస్యలతో బాధపడుతున్న 60 మందికి ఉచితంగా వైద్య పరీక్షలు అందజేసి, ఉచితంగా మందులు కూడా పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో పౌండేషన్ అధ్యక్షుడు కర్పూరపు పవన్‌కుమార్, కర్పూరపు రామకృష్ణ, నరహరి శేషగిరిరావు, యోగేంద్ర, చిలకా శ్రీకాంత్, సందీప్, హాస్పటల్ సిబ్బంది రాణి, రత్నం, నబీ తదితరులు పాల్గొన్నారు.

## ఇంటి ముందు దీపాలు వెలిగించండి

చీరాల, మేజర్ న్యూస్: ప్రతి ఒక్కరూ జనవరి 22వ తేది సోమవారం సాయంత్రం సూర్యాస్థమయం తర్వాత దేవతలను ప్రసన్న చేసుకోవడానికి ఇంటి ముందు దీపాలు వెలిగించాలని శ్రీస్వామి వివేకానంద అసోసియేషన్ ఆఫ్ ఫ్రెండ్స్ ట్రస్టు సెక్రటరీ బండారు బాపూజి సూచించారు. మండలంలోని దేవాంగపురి గ్రామంలో ఆదివారం ఆయోధ్య శ్రీరామ జన్మభూమి తీర్ధ కేత్ర పూజిత అక్షింతల వితరణ కార్యక్రమం శాస్త్రోక్తంగా నిర్వహించారు. ఈ సందర్భంగా శ్రీస్వామి వివేకానంద అసోసియేషన్ ఆఫ్ ఫ్రెండ్సు ట్రస్టు ప్రతినిధులు మాట్లాడుతూ జనవరి 22వ తేది అందరూ మీకు దగ్గరలో ఉన్న దేవాలయాల్లో చుట్టూ ప్రక్కల ఉన్న రామ భక్తులతో కలిసి భజన కీర్తనలు నిర్వహించాలని, సాయంత్రం ఇంటి ముందు దీపాలు వెలగించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ట్రస్టు సెక్రటరీ నాసిక శివాజి, కోశాధికారి పింజల శైలజ, బండారు ఛౌడేశ్వరి, లేళ్ళ నాగమణి, బండారు



ఝాన్సీ, సజ్జా లక్ష్మి, పోస్ట్ మాస్టర్ ఊటీ శంకర్‌రెడ్డి, జాండ్రపేట లైబ్రేరియన్ యన్నం లక్ష్మినారాయణ తదితర శ్రీ వివేకానంద అసోసియేషన్ ఆఫ్ ఫ్రెండ్స్ ట్రస్టు ప్రతినిధులు పాల్గొన్నారు.

## దామచర్లను కలిసిన గరికిపాటి వెంకట్



ఒంగోలు, మేజర్‌న్యూస్ : మాజీ శాసన సభ్యులు, తెలుగు దేశం పార్టీ రాష్ట్ర ఉపాధ్యక్షులు దామచర్ల జనార్ధన్‌ను దర్శి నియోజకవర్గ జనసేన నాయకులు గరికిపాటి వెంకట్ కలిశారు. ఆదివారం ఒంగోలులోని పార్టీ కార్యాలయంలో మర్యాదపూర్వకంగా కలిసి పుష్ప గుచ్ఛం అందజేశారు. అనంతరం పలు విషయాలు మాట్లాడుకున్నారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు మంత్రి శ్రీను, తదితరులు ఉన్నారు.

## రూ.130కోట్లతో సమ్మర్ స్టోరేజ్ ట్యాంకులు అభివృద్ధి

### ఉడా ఛైర్మన్ శింగరాజు మీనాకుమారి

### జంకెతో కలిసి అభివృద్ధి పనులు పరిశీలన



ఒంగోలు, మేజర్‌న్యూస్: నగరంలోని మామిడిపాలెం సమ్మర్ స్టోరేజ్ ట్యాంకుల అభివృద్ధి పనులను రూ 130 కోట్లతో చేపట్టినట్లు ఉడా ఛైర్మన్ సింగరాజు మీనా కుమారి తెలిపారు. ఆదివారం వైసీపి జిల్లా అధ్యక్షులు జంకె వెంకటరెడ్డితో కలిసి ట్యాంకు కట్టపై చేపట్టిన అభివృద్ధి పనులను పరిశీలించారు. ఆ ప్రాంతంలో జరుగుతున్న అభివృద్ధి పనుల గురించి వివరించారు. నగరంలోని మరికొన్ని పార్కులకు ఉడా నిధులతో ఆధునికరణ చేయబోతున్నట్లు మీనా కుమారి తెలియజేశారు. ఈ అభివృద్ధి పనులపై ఒంగోలు ఎమ్మెల్యే బాలినేని శ్రీనివాసరెడ్డి ఎప్పటికప్పుడు అడిగి తెలుసుకుంటున్నారని పేర్కొన్నారు. ఇప్పటికే సోలార్ లైట్లు ఫెన్సింగ్, యోగ కేంద్రం పూర్తి చేస్తామని, అందరి సహకారంతో మామిడి పాలెం చెరువు అన్ని విధాల సర్వాంగ సుందరంగా తీర్చిదిద్దామని తెలిపారు.





# విద్యార్థులు ఆత్మస్థైర్యంతో ముందుకు సాగాలి

### నిత్య యోగ సాధన శిబిరాన్ని సందర్శించిన కలెక్టర్ దినేష్‌కుమార్

ఒంగోలు, మేజర్‌న్యూస్: సాంఘిక సంక్షేమ హాస్టల్స్ విద్యార్థిని విద్యార్థుల్లో ఆత్మస్థైర్యం భవిష్యత్తును నిర్ణయించుకునే సత్తా పెంపొంది స్తున్నాయని జిల్లా కలెక్టర్ ఎస్ దినేష్ కుమార్ అన్నారు. నగరంలోని అంబేద్కర్ భవన్‌లో శ్రీ పతాంజలి శ్రీనివాస్ యోగ శిక్షణలో గత ఐదు నెలలుగా ప్రభుత్వ సాంఘిక సంక్షేమ హాస్టల్స్ విద్యార్థిని విద్యార్థులతో నిర్వహిస్తున్న నిత్య యోగ సాధన శిబిరాన్ని గౌరవ కలెక్టర్ సందర్శించడం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఈ నిత్య సాధన ద్వారా ఆశలు విద్యార్థుల లో ఆత్మస్థైర్యం,(గోల్ సెట్టింగ్) భవిష్యత్తు నిర్ణయం చేసుకునే సత్తా వారలో పెరిగిందని, విద్యార్థిని విద్యార్థులతో మాట్లాడిన తర్వాత తనకు ఈవిషయం తెలియ వచ్చిందని అదే విధంగా ఫిబ్రవరి 15వ తేదీ రథసప్తమి సందర్భంగా సూర్య భగవానుడికి నీరజనాల అర్పిస్తూ మూడు వేల మంది విద్యార్థిని విద్యార్థులతో 108 పర్యాయల సూర్య నమస్కారాలు నిర్వహించబోతున్నట్లు తద్వారా విద్యార్థుల విద్యార్థులందరికీ కూడా స్ఫూర్తిగా యోగ విద్య అందిస్తున్నట్లు తెలియజేశారు. ఈ సందర్భంగా పతంజలి శ్రీనివాస్ మాట్లాడుతూ ఈ ప్రభుత్వ, జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థిని విద్యార్థులకు యోగ విద్య అలాగే (పూర్తిగా సూర్య నమస్కారాల సాధన) సూర్య యజ్ఞం రాష్ట్రంలో ప్రకాశం జిల్లాలో మాత్రమే కొనసాగుతుందని ఈ ఈ ఘనత పూర్తిగా కలెక్టర్ దినేష్ కుమార్‌కి చెందుతుందని అందుకు మనమంతా ఒక రికార్డు సృష్టించి వారికి బహుమతిగా ఇవ్వాలని కృతజ్ఞతగా ఉండాలని తెలియజేశారు. తదుపరి కలెక్టర్ పిల్లలతో సరదాగా కొంత సమయం ఆటలతో గడిపారు. ఈ కార్యక్రమంలో యోగా శిక్షకులు తాత ప్రసాద్, కిరణ్ విజయలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా నున్న బాలసుబ్రమణ్యం జన్మదిన వేడుకలు



మద్దిపాడు, మేజర్‌న్యూస్: మండల పరిధిలోని వెల్లంపల్లి ఆవాస్ హొటల్ నందు మద్దిపాడు మండల జనసేన పార్టీ అధ్యక్షులు నున్న బాల సుబ్రహ్మణ్యం జన్మదిన వేడుకలను జనసేన పార్టీ నాయకుల ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ప్రకాశం జిల్లా అధ్యక్షులు షేక్ రియాజ్, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పెదపూడి విజయ్ కుమార్, రాష్ట్ర క్రియాశీలక సభ్యుల శిక్షణా చైర్మన్ ఈదర హరిబాబు, రాష్ట్ర అధికార ప్రతినిధి రాయపాటి అరుణ, ఆమంచి రాజేంద్ర, వినుకొండ నియోజక వర్గ నాయకులు నిస్సంకరరావు శ్రీనివాసరావు, అద్దంకి నియోజకవర్గ నాయకులు కంచర్ల శ్రీకృష్ణ, సంతనూతలపాడు నియోజకవర్గ సమన్వయకర్త కందుకూరి బాబు, సంతనూతలపాడు నియోజకవర్గ టీడీపీ ఇంచార్జీ విజయ్ కుమార్‌లు పాల్గొన్న సందర్భంగా వారు మద్దిపాడు మండల జనసేన పార్టీ అధ్యక్షుడు నున్న బాలసుబ్రమణ్యంకి పుష్పగుచ్ఛంతో సన్మానించి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. రాబోయే ఎన్నికల్లో జనసేన పార్టీ- ఉమ్మడి పొత్తులో పోటీ చేయనున్నట్లు దీనికి ఇరు పార్టీ నాయకులు సహకరించి విజయానికి కృషి చేయాలని వారు పిలుపునిచ్చారు. ముఖ్య అతిథులతో పాటుగా అతిథులుగా పాల్గొన్న, ఒంగోలు 38వ వార్డు కార్పొరేటర్ మలగా రమేష్, జనసేన పార్టీ జిల్లా కార్యదర్శి చల్లాకృష్ణ , జనసేన పార్టీ కొండెపి నియోజకవర్గ సమన్వయకర్త కనపర్తి మనోజ్ కుమార్, సంతనూతలపాడు నియోజకవర్గ నాయకులు దరిమడుగు నాగరాజు, చదలవాడ ఎంపీటీసీ పమిడి ముక్కల శివ కృష్ణ, సంతనూతలపాడు నియోజకవర్గ జనసేన ది టీడీపీ పార్టీల నాలుగు మండలాల అధ్యక్షులు ముద్రగడ ఫణీంద్ర, ముప్పవరపు వీరయ్య చౌదరి, మండవ జయంతిబాబు, హరి బాబు, గొల్లపల్లి సుబ్బారావు, వీర బ్రహ్మం సమక్షంలో కేకును కట్ చేసి బాలసుబ్రమణ్యానికి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఉప్పుగుండూరి నాగేశ్వరరావు, దేవబత్తిన ప్రసాద్, మార్నేని రాఘవేంద్రరావు, కోరిశపాడు మండల అధ్యక్షులు కొట్టే నరసింహారావు, అద్దంకి మండల అధ్యక్షులు సాధు వెంకటేష్, నాగులుప్పలపాడు మండల నాయకులు ధనుష్, సాయి చరణ్, కేశిన నాగరాజు, మద్దిపాడు మండల టీడీపీ నాయకులు యరగర్ల చైతన్య, వేల్పుల నాగరాజు, వెంకటాపురం గ్రామ నాయకులు సుబ్బారెడ్డి, గాజులపాలెం గ్రామ నాయకులు బేతనమూడి రాము, మద్దిపాడు మండల, గ్రామ కమిటీ సభ్యులు, జనసైనికులు, వీరమహిళలు, కార్యకర్తలు పాల్గొన్నారు.









# శుభకార్యాల్లో దామచర్ల

ఒంగోలు, మేజర్‌న్యూస్: మాజీ శాసన సభ్యులు, తెలుగు దేశం పార్టీ రాష్ట్ర ఉపాధ్యక్షులు దామచర్ల జనార్ధన్ ఆదివారం పలు శుభకార్యాలయాల్లో పాల్గొన్నారు. ముందుగా మధ్యాహ్నం నగరంలోని ఏ1 ఫంక్షన్ హాల్‌లో షైక్ కరీముల్లా కుమార్తె వివాహ వేడుకలో పాల్గొన్నారు. అనంతరం బృందావనం ఫంక్షన్ హాల్ నందు పోకూరి శ్రీనివాసరావు కుమార్తె ఓణిల కార్యక్రమంలో పాల్గొని ఆశీర్వదించారు.

మధ్యాహ్నం నగరంలోని 5వ డివిజన్ నందు సైయ్యద్ ఇర్ఫాన్ కుమారుని వివాహ వేడుకలో పాల్గొన్నారు. తదుపరి నగరంలోని కాపు కల్యాణ మండపంలో కార్పెంటర్స్ అసోసియేషన్ నూతన కార్యవర్గ ప్రమాణ స్వీకార కార్యక్రమంలో పాల్గొన్నారు. దామచర్ల వెంట పార్టీ ముఖ్య నేతలు ఉన్నారు.

## విజయవంతమైన జిల్లా స్థాయి చెకుముకి సైన్స్ సంబరాలు



ఒంగోలు, మేజర్‌న్యూస్ : జనవిజ్ఞాన వేదిక ఆధ్వర్యంలో జిల్లా స్థాయి చెకుముకి సైన్స్ సంబరాలు మద్దిపాడు మండలం ఏడుగుండ్లపాడులోని శ్రీ హర్షిణి జూనియర్ కాలేజిలో విజయవంతంగా జరిగాయి. ఈ చెకుముకి సంబరాల ప్రారంభ సభకు ముఖ్య అతిథులుగా జెవివి జిల్లా గౌరవ సలహాదారులు ఎ.వి.పుల్లారావు, జిల్లా ఉప విద్యాశాఖాధికారిణి అనితా రోజ్ మేరీ, శ్రీ హర్షిణి విద్యాసంస్థల అధినేత జి.రవికుమార్‌లు హాజరయ్యారు. జెవివి ఒంగోలు నగర అధ్యక్షులు యస్.వి రంగారెడ్డి అధ్యక్షతన జరిగిన జిల్లా చెకుముకి ప్రారంభ సభలో జెవివి సీనియర్ నాయకులు ఎ.వి పుల్లారావు మాట్లాడుతూ జ్ఞానవంతమైన సమాజమే అభివృద్ధి చెందుతుందని, సత్యాన్ని అన్వేషించడం ద్వారా మాత్రమే సమాజం జ్ఞానాన్ని సాధించగలదనీ అన్నారు. శ్రీ హర్షిణి విద్యాసంస్థలఅధినేత జి.రవికుమార్ మాట్లాడుతూ మూఢనమ్మకాలు సమాజ ప్రగతి నిరోధకాలనీ, మూఢనమ్మకాలను తొలగించడం కోసం జెవివి చేస్తున్న కృషి అభినందనీయమన్నారు. ఈ కార్యక్రమంలో జనవిజ్ఞాన వేదిక జిల్లా అధ్యక్షులు మండ్ల శ్రీనివాసులు, ప్రధాన కార్యదర్శి సిహెచ్ జయప్రకాష్, రాష్ట్ర కమిటీ సభ్యులు పి.స్వరూపారెడ్డి, యు భాస్కర్, సీనియర్ నాయకులు కె. సుబ్రహ్మణ్యాచారి, షేక్. ఖాజా హుస్సేన్, జిల్లా కోశాధికారి తిరుపతయ్య, యస్.వి రంగారెడ్డి, యన్.టి. వెంకటేష్, నల్లూరి వెంకటేశ్వరరావు, జి.శ్రీనివాసరెడ్డి, బి.దేవప్రసాద్, మెజీషియన్ బి.వి.రామన్ తదితరులు పాల్గొన్నారు.

## పూర్వ విద్యార్థుల 4వ ఆత్మీయ సమ్మేళనంలో ముత్తుముల



గిద్దలూరు, మేజర్‌న్యూస్: పట్టణంలోని విట్టా సుబ్బరత్నం కళ్యాణ మండపంలో శ్రీ వివేకానంద జూనియర్, డిగ్రీ కాలేజీకి చెందిన 1983-85, 1985-1988 బ్యాచ్‌ల విద్యార్థులు ఏర్పాటు చేసిన పూర్వ విద్యార్థుల 4వ ఆత్మీయ సమ్మేళనంలో గిద్దలూరు టీడీపీ ఇంచార్జ్ ముత్తుముల అశోక్ రెడ్డి పాల్గొన్నారు.

## అంగన్‌వాడీలపై ఎస్మా ప్రయోగం సరికాదు



నాగులుప్పలపాడు, మేజర్‌న్యూస్: అంగన్‌వాడీలు తమ న్యాయమైన సమస్యలు పరిష్కరించాలని కోరుతూ గత 27రోజుల నుండి చేస్తున్న నిరవధిక సమ్మె పైప్రభుత్వం ఎస్మా ప్రకటించడం సరైన పద్ధతికాదని రైతు సంఘం జిల్లా అధ్యక్షులు జె.జయంతి బాబు అన్నారు. ఎన్నికల సందర్భంగా పాదయాత్రలో ముఖ్యమంత్రి జగన్ మోహన్ రెడ్డి ఇచ్చిన వాగ్దానాలను అమలు చేయాలని అడగడం కూడ నేరమని వారిపై నిర్బంధాలు విధించడం బెదిరింపులకు గురిచేయడం చులకనగా మాట్లాడం దుర్మార్గమైన చర్యఅని జయంతిబాబు పేర్కొన్నారు. ఇప్పటికైన ప్రభుత్వం దిగివచ్చి అంగన్ వాడీల న్యాయమైన సమస్యలు పరిష్కరించాలని రైతు కౌలు రైతుసంఘాలు యుటిఎఫ్ మండల జిల్లానాయకులు మద్దతూ తెలిపి కోరారు. ఈ కార్యక్రమంలో కౌలు రైతుసంఘం జిల్లా సహాయకార్యదర్శి టి.శ్రీకాంత్ అంగన్‌వాడీ యూనియన్ నాయకులు వెంకటసుబ్బమ్మ, దుర్గా భవాణీ, రజనీ ప్రమీల, రమాదేవి, ముత్యాలమ్మ వివిధ గ్రామాల అంగన్‌వాడీ కార్యకర్తలు, ఆయాలు పాల్గొన్నారు.

## సీఐ రామ్‌నాయక్‌ను కలిసిన జనసేన నేతలు



పామూరు, మేజర్‌న్యూస్: పామూరు సీఐగా బాధ్యతలు చేపట్టిన రామ్ నాయక్‌ను ఆదివారం సాయంత్రం జనసేన నేతలు మర్యాదపూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలిపారు. జనసేన జిల్లా కార్యదర్శి ఎలమందల రహీముల్లా కార్యకర్తలతో కలిసి బదిలీపై వచ్చిన సీఐ కు పుష్ప గుచ్ఛం అందజేసి శాలువాలతో ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో జనసేన మండల అధ్యక్షులు ఏడుకొండలు, సందాని, గోస్ట్ సునీల్, జిలానీ, మధు, నరసింహ, నాని, నారాయణ, పగడాల మల్లి, తదితరులు పాల్గొన్నారు.

## కోడిపందాల స్థావరాలపై ఎస్సై దాడి



దొనకొండ, మేజర్‌న్యూస్: మండలంలోని దొండపాడు గ్రామ సమీప పొలాల్లో కోడిపందాలు ఆడుతున్న వారిని దొనకొండఎస్సై సైదుబాబు తన సిబ్బందితో కలిసి పట్టుకున్నారు. 13 మందిని పట్టుకున్నారు. వారి వద్ద నుంచి రూ.17,450లు నగదు, 10 సెల్ ఫోన్లు , కోడిపందాలకు వాడే 8 కత్తులు, 8 కోడి పుంజులు, 23 బైకులు స్వాధీనం చేసుకున్నట్లు తెలిపారు. వారిపై కేసు నమోదు చేసి కోర్టులో హాజరుపరుస్తామన్నారు.

# అంగన్వాడీలు ఉరివేసుకుని నిరసన



దర్శి, మేజర్‌న్యూస్: అంగన్ వాడీలు ఎస్మా చట్టాన్ని వ్యతిరేకిస్తూ దరిశి ఐ. సి. డి. ఎస్. ఆఫీసు వద్ద సమ్మె చేసి, ఉరివేసుకుని నిరసన తెలిపారు. 27వ రోజు అంగన్ వాడీల సమ స్యలను పరిష్కరించాలని ఆందోళనలు చేస్తున్న శిభిరం వద్దకు కాంగ్రిసు పార్టీ దరిశి నియోజక వర్గ ఇన్ చార్జీ పుట్లూ రి కోండారెడ్డి , నాయకులు ఏసు , కొండ గురవయ్య , కోటేశ్వరరావు మద్దత్తు తెలిపి ప్రసంగిస్తూ సమ్మె న్యాయ బద్ధం అని , నిషేదించే హక్కు ఏ ప్రభుత్వానికి లేదని , కేంద్రంలో కాంగ్రిసు ప్రభుత్వం వస్తే మీ సమస్యలను పరిష్కరులిస్తామని , వేతనాలు పెంచుతామని హామీ ఇచ్చారు. యూనియన్ దరిశి ప్రాజెక్టు ఉపాధ్యక్షురాలు నాగజ్యోతి మాట్లాడుతూ ముఖ్యమంత్రి పట్టించుకోకుండా ఎస్మా చట్టాన్ని ప్రయోగించడం అన్యాయం అని , 9వ తేదీల లోగా విధులలో చేరాలని, లేకపోతే డిస్మిస్ చేస్తామని జిల్లా కలెక్టర్లు బెదిరించడం వైసిపి ప్రభుత్వ దివాళా కోరుతనానికి నిదర్శనం గా ఉందని , ప్రభుత్వం చేతగాని తనం వలన సమ్మె 27 రోజులపాటు కొనసాగుతుందని , దినికి ప్రభుత్వమే బాధ్యత వహించాలని ఆయన తెలిపారు.ఎన్నికలలో గెలవడం కోసం అంగన్ వాడీలకు హామీలు ఇచ్చి అమలు చేయకపోవడంతో సమ్మె చేయవలసి వచ్చిందని మండిపడ్డారు. ఈ కార్యక్రమం లోనాయకులు రంగారావు , సందు వెంకటేశ్వరరావు, అచ్చమాంబ , మోహనరావు, సుజాతా, తిరపతమ్మ, ప్రశాంతి, మల్లేశ్వరి, నాగలక్ష్మీ , బాలమ్మ , ఫాతిమా పాల్గొన్నారు.

## విజయవంతమైన జిల్లా స్థాయి చెకుముకి సైన్స్ సంబరాలు



మద్దిపాడు, మేజర్‌న్యూస్: జనవిజ్ఞాన వేదిక ఆధ్వర్యంలో జిల్లా స్థాయి చెకుముకి సైన్స్ సంబరాలు మద్దిపాడు మం డలం ఏడుగుండ్లపాడులోని శ్రీ హర్షిణి జూనియర్ కాలేజి నందు ఆదివారం విజయవంతంగా జరిగా యి. ఈ చెకు ముకి సంబరాల ప్రారంభ సభకు ముఖ్య అతిథులుగా జెవి వి జిల్లా గౌరవ సలహాదారులు ఎ.వి.పుల్లారావు, జిల్లా ఉప విద్యాశాఖాధికారిణి అనితా రోజ్ మేరీ, శ్రీ హర్షిణి విద్యా సంస్థల అధినేత జి.రవికుమార్‌లు హాజరయ్యారు. జెవివి ఒంగోలు నగర అధ్యక్షులు యస్.వి.రంగారెడ్డి అధ్యక్షతన జరిగిన జిల్లా చెకుముకి ప్రారంభసభలో జెవివి సీనియర్ నాయకులు ఎ.వి.పుల్లారావు మాట్లాడుతూ జ్ఞానవంతమైన సమాజమే అభివృద్ధి చెందుతుందని అన్నారు. శ్రీ హర్షిణి విద్యాసంస్థల అధినేత జి.రవికుమార్ మాట్లాడుతూ మూఢన మ్మకాలు సమాజ ప్రగతి నిరోధకాలనీ, మూఢనమ్మకాలను తొలగించడం కోసం జెవివి చేస్తున్న కృషి అభినందనీయ మన్నారు. చెకుముకి పరీక్షల్లో తొలి మూడు స్థానాలు సాధిం చిన పాఠశాలలు పాఠశాలల విభాగంలో ప్రథమ స్థానం జడ్పీహెచ్‌ఎస్ మహమ్మదాపురం (హెచ్‌యంపాడు మం డలం), ద్వితీయ స్థానం ప్రభుత్వ ఉన్నత పాఠశాల వై.పా లెం, తృతీయ స్థానం జడ్పీహెచ్‌ఎస్ మొగల్లూరు (వెలి గండ్ల మండలం), ప్రైవేటు యాజమాన్యాల పాఠశాలల విభాగం లో ప్రథమ స్థానం గీతాంజలి హైస్కూల్, పొదిలి, ద్వితీయ స్థానం భాష్యం హైస్కూల్ ఒంగోలు, తృతీయ స్థానం కెవిఎ న్ఎల్ హైస్కూల్ మరపగుంట్ల (వెలిగండ్ల మండలం) వీరికి జిల్లా ఉప విద్యాధికారి అనిత రోజ్ మేరీ చేతు ల మీదుగా జ్ఞాపికలు, సర్టిఫికెట్లు బహుమతులు అందజేసి విద్యార్థుల ను అభినందించారు.

## ఆటోలో పోయిన నగదు, బంగారు వస్తువులు అప్పగింత



కనిగిరి, మేజర్‌న్యూస్: మండలంలోని ఏరువారిపల్లి గ్రామానికి చెందిన మంగమూరి లక్ష్మి ఆదివారం తన పుట్టిల్లు పామూరు మండలం రావిగుంటపల్లి నుండి మార్కాపురం వైపు వెళ్లే ప్యాసింజర్ ఆటోలో వస్తూ కనిగిరిలో ఆటో దిగే సమయంలో పరుసు మర్చి పోయింది. వెంటనే బాధితురాలు కనిగిరి పోలీస్టేషన్‌లో ఫిర్యాదు చేసింది. ఎస్సై కె.మాధవరావు తన సిబ్బందితో కలిసి సీసీ టీవీ ఫుటేజ్‌ని పరిశీలించి సదరు ఆటో నెంబర్‌ను కనుగొని డ్రైవర్‌తో మాట్లాడారు. పామూరు పట్టణానికి చెందిన ఆటో డ్రైవర్ చెన్నారపు వెంకటరమణ ఆమెను కనిగిరిలో దించి చిన్నారి కట్ల వద్దకు వెళ్లే సరికి ఆటో వెనుక భాగంలో సదరు బాధితురాలకు సంబంధించిన బ్యాగుగా గుర్తించారు. బ్యాగులో రెండున్నర సవర్ల బంగారు చైను, రెండు సవర్ల నల్లపూసల దండ, రూ.6వేలు నగదు ఉన్నట్లుగా గుర్తించి సదరు బ్యాగుని కనిగిరి పోలీస్ స్టేషన్‌కి తీసుకు వచ్చి ఎస్సై సమక్షంలో బాధితురాలు లక్ష్మికి అప్పగించారు. ఈ విషయంలో సహకరించిన కనిగిరి పోలీసు వారికి, ఆటో డ్రైవర్‌కి బాధితురాలు కృతజ్ఞతలు తెలిపింది.

## 200 లీటర్ల బెల్లం ఊట ధ్వంసం



బేస్తవారిపేట, మేజర్‌న్యూస్: మండలంలోని కోనపల్లి సమీపంలోని అటవీ ప్రాంతంలో ఆదివారం నాటుసార స్థావరాలపై పోలీసులు దాడులు నిర్వహించారు. ఈ దాడుల్లో నాటు సారా తయారు చేసేందుకు సిద్ధంగా ఉంచిన 200 లీటర్ల బెల్లం ఊటను గుర్తించి ధ్వంసం చేశారు. దాడుల్లో కంభం సర్కిల్ సీఐ రాజేష్ కుమార్, బేస్తవారిపేట ఎస్సై నరసింహారావు, పోలీసు సిబ్బంది పాల్గొన్నారు. నాటు సారా తయారు చేసినా, అమ్మినా చట్టపరమైన చర్యలు తప్పవని సిఐ రాజేష్ కుమార్ అన్నారు.

## 29 అక్రమ మద్యం సీసాలు స్వాధీనం



దొనకొండ, మేజర్‌న్యూస్: మండల పరిధిలోని దొనకొండ నుంచి అక్రమంగా తరలిస్తున్న 29 మద్యం సీసాలను స్వాధీనం చేసుకున్నట్లు ఎస్సై సైదుబాబు తెలిపారు. మంగినపూడి గ్రామానికి చెందిన పూల వెంకటేశ్వర్లు దొనకొండ నుంచి మంగినపూడి గ్రామానికి అక్రమంగా మద్యం తరలిస్తున్న సమాచారం తెలుసుకొని అతడిని మంగినపూడి గ్రామంలోఅదుపు లోకి తీసుకున్నారు. అతనిపై కేసు నమోదు చేసి చర్యలు తీసుకుంటామని ఎస్ఐ తెలిపారు.

**ముండ్లమూరులో....**



ముండ్లమూరు, మేజర్‌న్యూస్: మండలం లో మూడు గ్రామాల లో బెల్ట్ షాప్‌ల ద్వారా మధ్యం అమ్ముతున్న ముగ్గురుని ఎస్. ఐ కె. వి కృష్ణయ్య అదుపులోకి తీసుకున్నారు. వేముల బండ, పోలవరం, పసుపుగల్లు గ్రామ లలో మధ్యం అమ్ముతున్న ముగ్గురు ని అదుపులో కి తీసుకున్నారు. వారి వద్ద నుండి 49క్వార్టర్ బాటిల్ లు ను స్వాధీనం చేసుకు న్నారు. ముగ్గురిని సోమవారం కోర్ట్ లో హాజరు పరచను న్నట్లు ఎస్. ఐ తెలిపారు.

# కృష్ణ మెమోరియల్ స్కూల్‌లో 45 వార్షికోత్సం





ఒంగోలు,మేజర్‌న్యూస్: ఒంగోలు భాగ్య నగర్ లోని కృష్ణ మెమోరియల్ స్కూల్, నిన్న 7/01/2023, ఆదివారం సాయంత్రం 45 వార్షికోత్సవాన్ని ఎంతో ఘనంగా జరిపారు. పిల్లలు అందరూ నర్సరీ నుంచి పదవ తరగతి వరకు ఎంతో ఉత్సాహంగా పలు సాంస్కృతిక, నృత్య ప్రదర్శనలలో పాల్గొన్నారు. ఒకటవ తరగతి లో అభిరామ్ బృందం పల్సర్ బైక్ పాటకు చేసిన డ్యాన్స్ పలువురిని ఆకర్షించింది. ఇదేనా పల్లెటూరు పాట కు సంతోష్ గ్రూప్ చేసిన డ్యాన్స్ ఎంతో వైవిధ్యం గా నిలిచి, అందరికీ వారి యొక్క మనసులని వారి యొక్క స్వగ్రామాలను గుర్తుకు తెచ్చింది. రెండవ తరగతి చదువుతున్న అకిరా బృందం చేసిన రా రా రత్తమ్మ మరియు ఐదవ తరగతి నుంచి హర్ష వర్ధన్ బృందం చేసిన నాటు నాటు పాటకు వేసిన స్టెప్పులు కి కరతాళ ధ్వానులు మారు మోగి ప్రతిధ్వానించాయి.

## టిడిపిలోకి చేరిన ఇనమనమెల్లూరు యువకులు

మద్దిపాడు, మేజర్‌న్యూస్: మండలంలోని ఇనమనమె ళ్లూరు గ్రామ అంబేద్కర్ నగర యువకులు వై.నాగరాజు, వై.రాము, వై.అనిల్ కుమార్, వై.నాని బాబు, సువర్ణ రావు, సుధీర్, నిషి బాబు, పి.రాము, వై.వంశీకృష్ణ, జి.వంశీకృష్ణలు శనివారం సంతనూతలపాడు నియోజకవర్గ మాజీ ఎమ్మెల్యే, టిడిపి ఇన్చార్జి బి.ఎన్.విజయ్



కుమార్ సమక్షంలో ఒంగోలులోని ఆయన నివాస గృహం నందు టిడిపిలో చేరారు. ఇనమనమెల్లూరు గ్రామ తెలుగుదేశం పార్టీ నాయకులు కొండూరి ప్రభాకర్ రెడ్డి, గ్రామ తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు నైనాల భావన్నారాయణ, తెలుగుదేశం పార్టీ యూనిట్ ఇన్చార్జి దొప్పా శేషయ్య, ఇనమనమెల్లూరు గ్రామ తెలుగుదేశం పార్టీ అంబేద్కర్ నగర్ డైనమిక్ లీడర్ గంగవరపు జోసెఫ్, ప్రసన్న ఆధ్వర్యంలో వైసీపీ పార్టీ నుండి టిడిపిలోకి వెళ్లారు.

## మాజీ సర్పంచ్ కోటయ్యకు అన్నా ఘన నివాళి

అర్ధవీడు, మేజర్‌న్యూస్: మండలంలోని కాకర్ల మాజీ సర్పంచ్ జి.కోటయ్య అనారోగ్య కారణంగా మృతి చెందగా విషయం తెలుసుకున్న గిద్దలూరు శాసన సభ్యులు అన్నా రాంబాబు ఆదివారం వారి గ్రామానికి వెళ్లి



మృతదేహానికి నివాళులు అర్పించారు. అనంతరం వారి కుటుంబ సభ్యులను పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలిపారు. ఈ కార్యక్రమంలో పలువురు నాయకులు పాల్గొన్నారు.

## ఎంఈఓ-2 సంఘం జిల్లా అధ్యక్షునిగా కొండారెడ్డి ఎన్నిక

కనిగిరి, మేజర్‌న్యూస్: మండల విద్యాశాఖాధికారులు 2 సంఘం జిల్లా అధ్యక్షునిగా కనిగిరి పట్టణానికి చెందిన రాజాల కొండారెడ్డి ఎన్నికయ్యారు.మండల విద్యాశాఖాధికారులు 2 సంఘం జిల్లా నూతన కార్యవర్గం ఎన్నిక ఆదివారం జరిగింది. ప్రధాన కార్యదర్శిగా వి.గిరిధర శర్మ,



కోశాధికారిగా కె.శివాజి, గౌరవ అధ్యక్షులుగా డి.వెంకారెడ్డి, రాష్ట్ర కౌన్సిలర్లుగా సిహెచ్ సుబ్రహ్మణ్యం, డి.రామిరెడ్డి, రమాదేవి, రాజశేఖర్ రెడ్డిలు ఎన్నికయ్యారు. సహాధ్యక్షులుగా బి.నరసింహారావు, కార్యదర్శులుగా సుబ్బారావు, నాగలక్ష్మి, శ్రీనివాసులు, లక్ష్మీ నాయక్, యువి నారాయణ, టి.బాలాజీ, సుధాకర్‌లు ఎంపికయ్యారు. ఎంఈఓ-2 జాబ్ చార్టులో మార్పులు చేయాలని విద్యాశాఖ మంత్రి, ఉన్నతాధికారులను కలిసి వినతి పత్రం అందజేయాలని నూతన కార్యవర్గం తొలి సమావేశంలో తీర్మానించారు. సమగ్ర శిక్ష కార్యకలాపాలన్నీ ఎంఈఓ-2ల ద్వారా చేయిస్తున్నందున సమగ్ర శిక్ష సిబ్బంది సిఆర్పీలు, ఎంఐఎస్ కోఆర్డినేటర్లు, డేటా ఎంట్రీ ఆపరేటర్లను రెండో ఎంఈఓలకు కేటాయించాలని డిమాండ్ చేశారు.

## నూతన సీఐ రామ్‌నాయక్‌ను సన్మానించిన సర్పంచులు

పామూరు, మేజర్‌న్యూస్: బదిలీపై పామూరు సీఐగా బాధ్యతలు చేపట్టిన రామ్ నాయక్ ను సర్పంచులు సన్మానించారు. చిలంకూరు, ఇనిమెర్ల,



తూర్పు కోడిగుడ్లపాడు సర్పంచులు మలినేని శ్రీనివాసులు, సిద్ధమూర్తి లక్ష్మీనారాయణ రెడ్డి, దారపనేని కొండబాబులు ఆదివారం పట్టణంలోని సర్కిల్ కార్యాలయంలో మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్చం అందజేసి శాలువాలతో ఘనంగా సత్కరించారు.

# సమస్యల పరిష్కారం కోరుతూ ఎమ్మెల్యేకి వినతిపత్రం

అద్దంకి, మేజర్ న్యూస్: అపరిష్కృత సమస్యల పరిష్కారం కోరుతూ ఆంధ్ర ప్రదేశ్ కాంట్రిబ్యూటరీ పెన్షన్ స్కీం ఎప్లాయిస్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఎమ్మెల్యే గొట్టిపాటి రవికుమార్ కు వినతి పత్రం అందించారు. రాష్ట్రంలో చనిపోయిన సిపిఎస్ ఉద్యోగుల కుటుంబాల కొరకు మరియు సిపిఎస్ ఉద్యోగుల కొరకు ఇచ్చిన గ్రాడ్యుటి ఫ్యామిలీ పెన్షన్ దుర్భరమైన జీవితం నుండి విముక్తి కలిగించి గత తెలుగుదేశం ప్రభుత్వంలో ఆదుకోవడం



జరిగిందని, కానీ ప్రస్తుత జగన్ ప్రభుత్వం సిపిఎస్ జిపిఎస్ విధానాల నుంచి ఉద్యోగులను కాపాడేలా తెలుగుదేశం పార్టీ మేనిఫెస్టోలో చేర్చాలని ఎమ్మెల్యే గొట్టిపాటి రవికుమార్ ను సంఘ సభ్యులు కోరారు. ప్రభుత్వ ఉద్యోగులకు జీతాలు ఇవ్వలేని దుస్థితిలో రాష్ట్ర ప్రభుత్వం ఉందని డబ్బులు కావాలంటే అప్పులు తేవాలి, తీసుకొచ్చే అప్పుల లెక్కల్లో తప్పులతడకలు ఉన్నాయన్నారు. ఉద్యోగుల న్యాయమైన సమస్యలను పరిష్కరించాలని, సిపిఎస్ రద్దు చేస్తూ పాత పెన్షన్ విధానాన్ని పునరుద్ధరించాలని ఈ సందర్భంగా రాష్ట్ర ప్రభుత్వాన్ని ఎమ్మెల్యే గొట్టిపాటి రవికుమార్ డిమాండ్ చేశారు. రాష్ట్ర విభజన తర్వాత రాష్ట్రానికి తీవ్ర ఆర్థిక ఇబ్బందులు ఉన్నప్పటికీ ఉద్యోగుల శ్రేయస్సును దృష్టిలో పెట్టుకుని తెలుగుదేశం ప్రభుత్వం 43% ఫిట్మెంట్ తో పిఆర్సి ప్రకటించడమే గాక రాష్ట్ర విభజన నోట్ పై తేదీ జూన్ 2 నుండి అమలు చేసి నాలుగు వేల కోట్ల రూపాయల అరియర్స్ ను సైతం ఉద్యోగులకు అందజేసిందన్నారు. రాష్ట్ర విభజనతో హైదరాబాద్ నుండి అమరావతి వచ్చిన ఉద్యోగులకు 30% హెచ్ఆర్ఏ ఇవ్వటం జరిగింది అన్నారు. తెలుగుదేశం ఐదు సంవత్సరాల కాలంలో పది డిఏ లు చెల్లించడంతోపాటు డిఏ తొమ్మిది శాతం నుండి 30శాతంకు పెంచిన విషయాన్ని ఈ సందర్భంగా గుర్తు చేశారు. చంద్రబాబు పాలనలో 62 జీవోలు ఇచ్చి ఉద్యోగుల సంక్షేమానికి బాటలు వేస్తే, నేడు నాలుగు జీవోలతో ఆ సంక్షేమానికి బీటలు వాటిల్లేలా వ్యవహరించారని అన్నారు. ప్రస్తుత ప్రభుత్వం ఉద్యోగుల జీతాల్లో కోత కోయడమే కాక వారి నుంచి రివర్స్ లో బకాయిలు రికవరీ చేసేందుకు సిద్ధం కావడం దారుణమన్నారు. ప్రభుత్వానికి ప్రజలకు మధ్య వారధిగా ఉంటూ పాలనా యంత్రాంగంలో కీలక సేవలు అందించే ఉద్యోగులపై ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి తన వైఖరిని మార్చుకోవాలన్నారు. ఉద్యోగులు తమ న్యాయమైన హక్కుల కోసం రాష్ట్ర వ్యాప్తంగా చేసే పోరాటానికి తెలుగుదేశం పార్టీ తరపున సంపూర్ణ మద్దతుగా ఉంటామని ఎమ్మెల్యే గొట్టిపాటి రవికుమార్ స్పష్టం చేశారు.

## కృష్ణమోమెరియల్ స్కూల్లో వార్షికోత్సవ వేడుకలు

ఒంగోలు, మేజర్‌న్యూస్: స్థానిక భాగ్యనగర్‌లోని కృష్ణ మెమోరియల్ స్కూల్‌లో ఆదివారం సాయంత్రం 45వ వార్షికోత్సవాన్ని ఎంతో ఘనంగా జరిపారు. పిల్లలు అందరూ నర్సరీ నుంచి పదవ తరగతి వరకు ఎంతో ఉత్సాహంగా పలు సాంస్కృతిక, నృత్య ప్రదర్శనలలో పాల్గొన్నారు. ఒకటవ తరగతిలో అభిరామ్ బృందం పల్సర్ బైక్ పాటకు చేసిన డ్యాన్స్ పలువురిని ఆకర్షించింది. ఇదేనా పల్లెటూరు పాటకు సంతోష్ గ్రూప్ చేసిన డ్యాన్స్ ఎంతో వైవిధ్యంగా నిలిచి, అందరి మనసులని వారి స్వగ్రామాలను గుర్తుకు తెచ్చింది.



రెండవ తరగతి చదువుతున్న అకిరా బృందం చేసిన రా రా రత్తమ్మ, ఐదవ తరగతి నుంచి హర్ష వర్ధన్ బృందం చేసిన నాటు నాటు పాటకు వేసిన స్టెప్పులుకి కరతాళ ధ్వనులు మారు మోగి ప్రతిధ్వనించాయి.

## మానవత సంస్థకు శాంతి రథం, ఫ్రీజర్ బాక్సులు వితరణ

పొదిలి , మేజర్ న్యూస్: టపొదిలిలోని మానవత స్వచ్ఛంద సేవా సంస్థ ఆధ్వర్యంలో శాంతి రథం, ఫ్రీజర్ బాక్సులు ఏర్పాటు చేశారు. వీటిలో శాంతి రథం శ్రావణి వెంకటేశ్వర్లు, విజయగౌరి దం పతులు అందచేశారు. కాటూరి పెద్దబాబు, డాక్టర్ యర్రం వెంకటరెడ్డి, సానికొమ్ము శ్రీనివాసరెడ్డి ఫ్రీజర్ బాక్సులను అందచేశారు. వీటిని సంస్థ వ్యవస్థాపకులు రామచంద్రారెడ్డి రిబ్బన్ కట్ చేసి ఆదివారం ప్రారంభించారు. వీటి సేవలు అందు బాటులోకి వచ్చినట్లు చెప్పారు. సర్వసభ్య ఆత్మీయ సర్వసభ్య సమావేశం జరిగింది. మహిళలకు ఆటల పోటీలు జరిపారు.



విజేతలకు బహుమతులతో పాటు, సభ్యులకు మెమొంటొలను అందచేశారు. కార్యక్రమంలో మువ్వల పార్థసార ధి, సామంతపూడి నాగేశ్వరరావు, షేక్.నూర్జహాన్, మస్తాన్‌వలి, కల్లం వెంకట సుబ్బారెడ్డి, యర్రంరెడ్డి వెంకటేశ్వరరెడ్డి, షేక్.యాసిన్, పులిగొర్ల శ్రీనివాసులు, ధర్నాసి రామారావు, గూడూరి వినోద్, యక్కల శేషగిరిరావు, బివి.రెడ్డి, సానికొమ్ము జగన్‌మోహనరెడ్డి, కె.యల్లమందారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## చెకుముకి టాలెంట్ టెస్ట్‌లో గీతాంజలి విజయదుందుబి

పొదిలి,మేజర్‌న్యూస్ : జన విజ్ఞాన వేదిక నిర్వహించిన జిల్లా స్థాయి చెకుముకి టాలెంట్ టెస్ట్ పోటీ పరీక్షలలో పొదిలికి చెందిన గీతాంజలి ఇంగ్లీషు మీడియం పాఠశాల విద్యార్థులు విజయ దుందుబి మోగించారు. పాఠశాలకు చెందిన



ఎస్.కె.ఐమన్, ఎస్.కె.హిఫ్జా, కె.ఈశ్వర్‌లు జిల్లా స్థాయిలో ప్రథమ స్థానం పొంది, రాష్ట్ర స్థాయికి ఎంపికయ్యారు. ప్రకాశం జిల్లా నుంచి ఈ ముగ్గురు విద్యార్థులు రాష్ట్ర స్థాయి పోటీల్లో పాల్గొంటారు. ఈసందర్భంగా గీతాంజలి విద్యా సంస్థల చైర్‌పర్సన్ డాక్టర్ కె.భాగ్యలక్ష్మి, డైరెక్టర్లు దుర్గా ప్రసాద్, ప్రజ్వల, అలేఖ్య, ప్రిన్సిపల్ ప్రశాంతి విజేతలను అభినందించారు. వారి తల్లిదండ్రులను అభినందించారు. భవిష్యత్‌లో మరింత పేరు తేవాలని కోరారు. కార్యక్రమంలో దేవ ప్రభాకర్, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## 27 అంకె ఆకారంలో అంగన్వాడీలు వినూత్న నిరసన

మద్దిపాడు, మేజర్‌న్యూస్: ఇప్పటికైనా ప్రభుత్వం కళ్ళు తెరిచి అంగన్వాడీల న్యాయమైన డిమాండ్లను పరిష్క రించాలని సిఐటియు నాయ కులు పల్లాపల్లి ఆంజనేయులు డిమాండ్ చేశారు. మండల కేంద్రమైన మద్ది పాడులో అంగన్వాడీలు చేస్తున్న దీక్షలు ఆదివారం 27వ రోజుకు చేరుకున్నాయి. ఈ సందర్భంగా అంగన్వాడీలు 27 నెంబర్ ఆకారంలో కూర్చొని నిరసనను



తెలిపారు. అనంతరం ఆంజనేయులు మాట్లాడుతూ ప్రభుత్వం దిగివచ్చే వరకు తమ పోరాటం ఆగదన్నారు. త్వరలోనే ఈ ప్రభుత్వానికి తగిన బుద్ధి చెబుతామని చెప్పారు. ఇప్పటికే అంగన్వాడీలను చూసి ప్రభుత్వానికి వణుకు వచ్చిందని, అందులో భాగంగానే యస్మ ను ప్రయోగించిందన్నారు. ప్రభుత్వానికి వ్యతిరేకంగా పెద్ద ఎత్తున నినాదాలు చేశారు. సమ్మెలో సిఐటియు నాయకులు ఆదిలక్ష్మి, అంగన్వాడీలు అధిక సంఖ్యలో హాజరయ్యారు.

## 'అన్నా ది బెస్ట్' 10వ వసంతం క్యాలండర్‌ను ఆవిష్కరించిన ఎమ్మెల్యే అన్నా

గిద్దలూరు, మేజర్‌న్యూస్: 2024వ నూతన సంవత్సరాన్ని పురస్కరించుకొని వైసీపీ నాయకులు, అభిమానులు ఏర్పాటు చేసిన 'అన్నా ది బెస్ట్' 10వ వసంతం క్యాలండర్లను గిద్దలూరు శాసనసభ్యులు అన్నా రాంబాబు ఆదివారం ప్రారంభించారు. గత 10 సంవత్సరాలుగా వైసీపీ నాయకులు, అన్నా అభిమానులు క్యాలెండర్‌ను ఏర్పాటు చేస్తున్నారు. అందులో భాగంగా ఆదివారం గిద్దలూరు పట్టణంలోని పాతాళ నాగేశ్వరస్వామి ఆలయంలో జరుగుతున్న కార్యక్రమంలో అన్నా పాల్గొని 2024 నూతన సంవత్సర క్యాలెండర్‌లను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో పలువురు వైసీపీ నాయకులు, ప్రజాప్రతినిధులు, అభిమానులు పాల్గొన్నారు.

